303519



SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 13-7-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 103 6 పుటలు 12 పైసలు

దేశంలో నక్సలైట్ ఉద్యమ విస్తరణ పట్ల ఢిల్లీవర్గాల ఆందోళన

నాగ, మిజో విద్రోహులతో చేరి, చైనా నుంచి ఆయుధాలు పొందుతున్నట్టు వెల్లడి

పరిస్థితిని వెంటనే అదుపులో పెట్టడానికి రాజకీయ, ఆర్థిక పరిష్కార మార్గాలు కనుగొనాలని అభిజ్ఞుల సూచన

న్యూఢిల్లీ, జూలై 12 :

అగ్నియాసియాలోని కమ్యూనిస్టు గెరిల్లా పోరాటాల వలె భారత్‌లో నక్సలైట్ ఉద్యమం తీవ్ర ప్రమాదకరంగా పరిణమించింది.

కమ్యూనిస్టు చైనా కరపత్రాలు, పుస్తకాలు, రేడియో ప్రసారాల ద్వారా ఈ ఉద్యమాన్ని ప్రోత్సహిస్తున్నది. కాని ముఖ్యమైన విషయమేమిటంటే ఈ గెరిల్లా పోరాటాలకు ప్రతిసారి ప్రజల మద్దతు లభించకపోవడం.

నక్సలైట్ తిరుగుబాట్ల సంఘటనలను ఢిల్లీలోని ఉన్నతస్థాయి రాజకీయ నిపుణులు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. అధికంగా యువకుల నాయకత్వంలో నిర్వహించబడుతున్న ఈ నక్సలైట్ ఉద్యమంవల్ల ఏర్పడిన ప్రమాదాన్ని అదుపు చేయడానికి రాజకీయ, ఆర్థిక పరిష్కారాలు అవసరమని రాజకీయ నిపుణులు నిర్ధారణకు వచ్చారు.

యువజనులు జరుపుతున్న ఈ తిరుగుబాట్లను పోలీసులు ఒక్కటే అణచ జాలరని అన్న భావాన్ని ఆకస్మికంగా పొందినట్లు కనబడుతున్నది.

ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రస్తుత సామాజిక వ్యవస్థను కూలద్రోయాలని వారు భావిస్తున్నారు. ఉద్యోగాలు లేవు. ధరలు పెరిగిపోయాయి. ఇలాంటి తిరుగుబాట్లు పెరగడానికి ఇవి అనుకూలమైన కారణాలుగా రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు.

ఢిల్లీలో ఒక పరిశీలకుడు ఇలా వ్యాఖ్యానించారు : యువతీయువకులు పొరాడాలన్న భావాన్ని ఆకస్మికంగా పొందినట్లు కనబడుతున్నది.

ప్రభుత్వం నక్సలైట్ కదలికలపట్ల ఉదాసీనంగా ఉన్నది. హింసాత్మకమైన స్వీకరించిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ సమస్యను స్వయంగా పరిశీలించవలసి ఉన్నది.

కలకత్తాలో ఉన్నత, మధ్య తరగతికి చెందిన యువతీ యువకులు స్కూళ్లపైనా, కాలేజీలపైనా, ప్రభుత్వ కార్యాలయాలపైన తరచుగా దాడులు జరుపుతున్నారు. వారు కరపత్రాలు, పుస్తకాలు, బాంబ్ బ్యాక్జీలను పంచిపెడుతున్నారు.

నిపుణులు నిర్ధారించారు : యువతీయువకులు పొరాడాలన్న భావాన్ని ఆకస్మికంగా పొందినట్లు కనబడుతున్నది.

ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రస్తుత సామాజిక వ్యవస్థను కూలద్రోయాలని వారు భావిస్తున్నారు. ఉద్యోగాలు లేవు. ధరలు పెరిగిపోయాయి. ఇలాంటి తిరుగుబాట్లు పెరగడానికి ఇవి అనుకూలమైన కారణాలుగా రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు.

దేశంలో 20 వేల మంది నక్సలైట్లు ఉన్నారని నిపుణులు అంచనా వేశారు. వీరిలో వేలమంది ఉన్నత చదువులు చదివిన యువతీయువకులు వున్నారు. కొందరు ఆయుధాలు, బాంబులుగుండు సామగ్రికి సంబంధించిన విషయాలలోనిపుణులు కూడా వున్నారు. తిరుగుబాటుదారులు గూడచారి పద్ధతులు అనుసరిస్తున్నారు. నిపుణుల సలహాలు అవసరమైనప్పుడు నిపుణులైన వారిని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి పంపుతున్నారు.

ముఖ్యంగా నక్సలైట్ల కార్యకలాపాలు ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్‌లోను, దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్, కేరళలోను కేంద్రీకరించబడినవి.

విప్లవ ఉద్యమం ఇతర రాష్ట్రాలకు కూడా ఒక అంటు వ్యాధిలా వ్యాపించకుండా అధికారులు ఆశ్చర్య పడనక్కరలేదు.

ఇటీవల కొత్త పరిణామం తలయెత్తింది. ఇది చాలా ప్రమాదకర పరిణామం. నక్సలైట్ తిరుగుబాటుదారులు దేశంలోశాంతి సంపదలోని వాగ, మిజో విద్రోహులతో చేరుతున్నారు. వాగాల ద్వారా నక్సలైట్లకు చైనానుంచి ఆయుధాలు అందుతున్నట్లు సాక్ష్యాధారాలు వెల్లడైనాయి. ఆయుధాల వినియోగంలోను, ప్రచారపద్ధతిలోను నక్సలైట్లకు శిక్షణ గరపడానికి చైనా సిద్ధపడినట్లు తెలుస్తున్నది.

నక్సలైట్లు తమ స్థావరాలుగా పరిహద్దులను, ప్రత్యేకించి అడవి ప్రాంతాలను వినియోగించు కుంటున్నారు.

ఆహారధాన్యాలు ఆయుధాలు నిల్వచేసుకోవడానికి డిపోల్ పరిహద్దులను ఉపయోగించుకున్నట్లు ఇటీవల సమాచారం చేరింది. ఈ శిబిరాలు బయటపడితే, నక్సలైట్లు పరలోకానికి పోతున్నారు. వీరు సాధారణంగా స్థానిక ప్రజలను భయపెట్టి డబ్బు, ఆహారధాన్యాలు, ఆయుధాలు సంపాదించుకుంటున్నారు.

సరిహద్దులలో అడవులు గస్తీ చౌకీలను ఏర్పాటుచేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు ముందు జాగ్రత్త కోసం చర్యలు తీసుకున్నవి. నక్సలైట్ తిరుగుబాటుదారులు అధికంగా ఉన్నచోట్ల పోలీసుదళాలను, ప్రత్యేక సాయుధ దళాలను నియమిస్తున్నారు.

ఇంతవరకు దేశంలో రెండు వేలమంది నక్సలైట్లను అరెస్టు చేశారు. నక్సలైట్లను కాల్చివేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు.

ఆర్థిక పరమైన సమస్యల పట్ల నిపుణులు ఆందోళన పడుతున్నారు. ఉద్యోగ వసతులు పెంచడం, నక్సలైట్ల కార్యకలాపాలు ప్రముఖంగా ఉన్నచోట గ్రామాలలో కుటీర పరిశ్రమలు జారీయెత్తున నెలకొల్పడం వంటి చర్యలు వెంటనే చేపట్టాలని నిపుణులు భావిస్తున్నారు.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్లు ఉధృతంగా పనిచేస్తూ, కొన్ని గ్రామాలలో శిస్తులుకూడా వసూలు చేస్తున్నారు. ఆంధ్రలో గిరిజనులనబడేవారు ఈ నక్సలైట్లలో హెచ్చుమంది ఉన్నారు. నిపుణుల సంఘం కూడా నక్సలైట్లను ఘనపరిశ్రమల నిర్వహణకు ప్రభుత్వం సహాయం చేయాలని ఇతర సదుపాయాలు కలిగించాలని సిఫారసు చేసింది.

పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నది. హింసాత్మకమైన స్వీకరించిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ సమస్యను స్వయంగా పరిశీలించవలసి ఉన్నది.

కలకత్తాలో ఉన్నత, మధ్య తరగతికి చెందిన యువతీ యువకులు స్కూళ్లపైనా, కాలేజీలపైనా, ప్రభుత్వ కార్యాలయాలపైన తరచుగా దాడులు జరుపుతున్నారు. వారు కరపత్రాలు, పుస్తకాలు, బాంబ్ బ్యాక్జీలను పంచిపెడుతున్నారు.

దేశంలో నక్సలైట్ ఉద్యమం విస్తరణ పట్ల ఢిల్లీ వర్గాల ఆందోళన

నాగ, మిజో విద్రోహులతో చేరి, చైనా నుంచి ఆయుధాలు పొందుతున్నట్టు వెల్లడి

పరిస్థితిని వెంటనే అదుపులో పెట్టడానికి రాజకీయ, ఆర్థిక పరిష్కార మార్గాలు కనుగొనాలని అభిజ్ఞుల సూచన

న్యూఢిల్లీ, జూలై 12 : సిక్కిం, భూటాన్‌లపై అకస్మాత్తుగా రష్యాకు ఆసక్తి పెరగడంవల్ల వీటిపై రష్యా కన్ను వేసినట్లు ఇక్కడ దవుత్య పరిశీలకులు భావిస్తున్నారు.

సోవియట్ ప్రముఖ వార్తాపత్రిక న్యూ టైమ్స్‌లో ఇటీవల ప్రచురించిన వ్యాసములో సిక్కిం, భూటాన్‌లను గురించి ప్రస్తావించడం ఇదే ప్రథమం.

ఈ పత్రిక చైనావారిని తీవ్రంగా విమర్శిస్తూ, చైనా ఏజంట్లు సిక్కిం, భూటాన్‌లలో కుట్రపన్నుతున్నారని, ఈ భూభాగాలు ఒకప్పుడు చైనీయులచే పరిపాలింపబడినవని పదేపదే నొక్కి చెప్పడం షెకింగ్ విరమించుకోలేదని తెలిపింది.

చైనీయులను విమర్శించి, అన్యదేశంగా భారత్‌ను బలపరచి, తమకు ప్రయోజనం చేకూర్చుకోవాలని రష్యన్లు ప్రయత్నిస్తున్నట్లు ఇక్కడ కొందరు నిపుణులు భావిస్తున్నారు.

భారత్ ద్వారా సిక్కిం, భూటాన్‌లకు ఆర్థిక సహాయం చేయడానికి కూడా రష్యా త్వరలో సిద్ధపడవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం [illegible] భూటాన్‌లో [illegible] అభివృద్ధికి సహాయపడుతున్నది. కొలంబో పథకంకింద ఆస్ట్రేలియాకూడా కొంత సహాయం చేస్తున్నది. కాని ప్రధానంగా భారత్ నుంచే భూటాన్‌కు సహాయం అందుతున్నది.

నేపాల్—భారత్‌ల మధ్య సంబంధాలను కలుషితం చేయడానికి చైనీయులు ప్రయత్నిస్తున్నారన్న విషయం కూడా మాస్కోకు ప్రయోజనకరమైన అంశం.

సిక్కిం, భూటాన్ వంటి హిమాలయ దేశాల విషయంలో తమ వైఖరి యథాతథ పరిస్థితి కొనసాగాలన్నదేనని మాస్కో న్యూఢిల్లీకి స్పష్టం చెబుతున్నది. ఈ హిమాలయ దేశాల ప్రస్తుత వ్యవస్థలో ఏమైనా మార్పు తెస్తే, అది ఆ దేశాలకు, భారత్‌కు మధ్య కల్లోలాన్ని తెచ్చిపెట్టవచ్చునని రష్యన్లు అభిప్రాయపడుతున్నారు. ఇందుకు ప్రయత్నం చేసే ఆ దేశాలలో కొన్ని శక్తులకు ప్రోత్సాహం ఇవ్వడంలో చైనా ప్రధానపాత్ర వహిస్తుందికూడా.

(నాఫెన్)

రాష్ట్రపతి ఢిల్లీ ప్రయాణం

మద్రాసు, జూలై 12 : రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానం 'రాజదూత్'లో బయలుదేరి ఢిల్లీ వెళ్లారు. తమిళనాడు మంత్రులు, ప్రధాన న్యాయమూర్తి, స్థానిక సైన్యాధికారులు మీనంబాకం విమానాశ్రయంవద్ద వీడ్కోలు చెప్పారు.

శ్రీకాకుళం ఏజన్సీలో ఇంకా నక్సలైట్ల బెడద

అభిజ్ఞ వర్గాల భావన

(స్వకీయ విలేఖరి) విశాఖపట్టణం, జూలై 12 :

వెంపటపు సత్యం, ఆదిభొట్ల కైలాసంలు మరణించినా, నాగభూషణ పట్నాయక్, ముఖలింగం, అప్పనసూరి వంటి అగ్రనాయకులు ఇంకా తమ కార్యకలాపాలు సాగిస్తున్నందున, శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ ఉద్యమం సమసిపోయినదని ఇప్పుడే చెప్పడానికి వీలులేదని ఇక్కడివారు అభిప్రాయపడుతున్నారు.

వెంపటపు సత్యం, ఆదిభొట్ల కైలాసంల మృతి ఫలితంగా ఎజన్సీ ప్రాంతంలో పోలీసుల నైతిక బలం పుంజుకున్నది. ఎల్విన్ పేటకు చెందిన ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ సాహసం ఫలితంగా ఇద్దరు ప్రముఖ నక్సలైట్ నాయకులు మరణించారు. ఏజన్సీ ప్రాంతంలో ప్రజల భయాందోళనలు కొంతవరకు తగ్గవచ్చు కాని పశ్చిమ బెంగాల్‌లో విప్లవం కోసం నక్సలైట్ బృందాలు శ్రీకాకుళం ప్రాంతంనుంచే పంపబడుతున్న విషయాన్ని మరచిపోకూడదు.

శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ దళాలలోకి స్త్రీలనుకూడా చేర్చుకోవడం జరుగుతున్నది.

చారుమజుందార్, సన్యాల్‌లు పశ్చిమబెంగాల్‌లో రాష్ట్ర వ్యాపితంగా నక్సలైట్ ఉద్యమం తీసుకురావాలని తలపెట్టారు.

శ్రీ జలగం వెంగళరావు రాష్ట్రపాలనా బాధ్యతను స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో పోలీసుల నైతిక బలాన్ని అద్భుతంగా పెంపొందించారు. ప్రత్యేకించి శ్రీకాకుళం జిల్లాలో పోలీసుల నైతిక బలాన్ని పెంచారు. కాని మావో ఆలోచనలు తీవ్రంగా ప్రచారం చేయబడిన గిరిజనులోని ఇప్పటికీ తగిన సత్రవమ మార్గంలో పెట్టడం పోలీసు దళాలకు మాత్రమే సాధ్యపడదు.

అధిక సంఖ్యలో ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పడం ద్వారాను, గిరిజన కో-ఆపరేటివ్ సంస్థలకు పెరింత ఆర్థిక సహాయం చేయడం ద్వారాను ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసి వున్నది.

ప్రభుత్వం ఉదాసీన భావంలో ఘోరంగా తిరిగి ఎన్నదైనా ఏజన్సీ ప్రాంతంలో మళ్ళ అలజడి రావచ్చు. శ్రీకాకుళం జిల్లాలో అదనపు పోలీసు దళాలు కొనసాగడం అవసరమని ఇక్కడిప్రజలు అభిప్రాయపడుతున్నారు.

పోలీసులకు నక్సలైట్లకు మధ్య సంఘర్షణ జరిగిన సమయంలో వెంపటపు సత్యనారాయణకు ఒక బెంగాలీ వైద్యుడు చికిత్స చేస్తున్నాడు. శ్రీ సత్యంకాలేయ సంబంధమైన వ్యాధితో తీవ్ర వ్యాధిగ్రస్తుడై వున్నారు. సత్యం అసలు భార్య ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులోవున్నది. సత్యం భౌతిక కార్యానికిలంత్యక్రియలుజరిపేందుకుఆయన భార్యను పెరోల్‌పై విడుదల చేసేదీ లేనిదీ ఇంకా తెలియ లేదు.

పది హేను రోజులక్రితం ఆదిభొట్ల కైలాసం కుమార్తెను పోలీసులు అరెస్టు చేశారు. తన తండ్రి ఆదిభొట్ల కైలాసం, వెంపటపు సత్యనారాయణలోపాటు రహస్య ప్రదేశంలో వుంటాడన్న విషయం తెలియదు తండ్రి ఎక్కడ వున్నదీ పోలీసులకు ఆచూకీ తెలిసింది.

ఆదిభొట్ల కైలాసం భౌతిక దేహాన్ని ఆయన భార్య గుర్తుపట్టింది. శ్రీ కైలాసం బ్రాహ్మణుడైనందున ఆయన మృతదేహాన్నిసంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు జరుపడానికి భార్యకు అప్పగిస్తారో లేదో ఇంకా తెలియ లేదు.

పోస్టుమార్టం నిమిత్తం సత్యం, కైలాసంల భౌతిక దేహాలను పార్వతి పురానికి తీసుకువచ్చారు.

సిక్కిం, భూటాన్‌లపై సోవియట్ రష్యా కన్ను

బెంగాల్ అలర్లవల్ల దేశరక్షణ సమస్య ఉత్పన్నం కాలేదు

జగ్జీవన్‌రామ్ భావం

వారణాసి, జూలై 12 : బెంగాల్‌లో దవర్జన్యకాండ, దహనాలు, ఇతర కల్లోలాలు దేశరక్షణ సమస్యకు దారితీయలేదని రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ విన్నవించారు.

బెంగాలులో ఎమర్జెన్సీ ఎన్నికలు జరుగుతాయా ? అని కలకత్తానుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ జగ్జీవన్‌రామ్‌ను పత్రికా విలేకరులు ప్రశ్నించారు.

రక్షణమంత్రి ఇందుకు సమాధానం చెబుతూ, బెంగాలులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వీలు లేకపోతే రాష్ట్రపతిపాలన, ఎన్నికలు వస్తాయని అన్నారు.

రాష్ట్రంలో ఇరిగేషన్ కమిషన్

అగుపడుతున్న ప్రకారం విశాఖకు రాసిపరిస్థితి

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, జూలై 12: శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షతను నియమించబడిన కేంద్ర ఇరిగేషన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనకుగాను నిన్నటి ఇక్కడకు రావలసింది. కాని రాలేదు. వారు భువనేశ్వర్‌లో ఆగిపోయినట్లు తెలియ వచ్చింది.

కేంద్ర వ్యవసాయశాఖలో విస్తరణవిభాగం కమిషనర్ శ్రీ డి.వి. రెడ్డి ప్రస్తుతం ఇక్కడ వుండి విశాఖజిల్లా వ్యవసాయ, రివిన్యూ అధికారులతో జిల్లా ఇరిగేషన్ సమస్యలనుగురించి చర్చలు జరిపారు.

పంచాయితీ ఎన్నికల కారణంగా జిల్లా ప్రజాప్రాయుకులు, శాసన సభ్యులు, మంత్రులు కూడా ఇరిగేషన్ కమిషన్‌ను కలుసుకోలేకపోయారు. రైతుల అవసరాలను వివరించడానికి నిన్న నేడు కూడా రాలేదు. వారంతా పంచాయితీ ఎన్నికలలో నిమగ్నులై వున్నారు.

మొత్తం మీద ఇరిగేషన్ కమిషన్ నివేదికకు అధికారుల నివేదికగా వుండగలదనే భావం ఇక్కడ కనపడుతున్నది. రాష్ట్రంలో ఇరిగేషన్ కమిషన్ పర్యటనకు అనువైన కాలాన్ని నిర్ణయించ లేదని, అందువల్ల ప్రజాభిప్రాయం తెలుసుకునే అవకాశం దానికి లేకపోతున్నదని కూడా భావిస్తున్నారు.

'అరబ్‌ల పట్ల రష్యా వైఖరి మారలేదు'

ఉభయ పక్షాల మధ్య పూర్తి అంగీకారం కుదిరినట్టు మాస్కోలో వెల్లడి

కైరో, జూలై 12: సోవియట్ నాయకులతో ఈజిప్టు అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాసర్ పశ్చిమాసియా సమస్య గురించి, ద్వైపాక్షిక సమస్యల గురించి పూర్తి సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపారని మధ్యప్రాచ్య వార్తా సంస్థ తెలియ జేసింది.

ఉభయ పక్షాల మధ్య పూర్తి అంగీకారం కుదిరినదని సమావేశ వర్గాల వారుమాస్కోలో చెప్పారు.

అరబ్‌లను రాజకీయంగాను, సైనికంగాను బలపరచాలన్న రష్యా విధానంలో ఎట్టిమార్పులు రాలేదని పేరు తెలిపారు.

నేడు కూడా ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు శ్రీ మహమ్మద్ రియాద్, శ్రీ ఆండ్రిగ్రోమికోలు సంభాషణలు కొనసాగిస్తారు. నాసర్ కైరోకు తిరిగి వెళ్లేముందు విస్తృతమైన చర్చలు సమావేశం జరుగుతుందని ఈ వర్గాల వారు చెప్పారు.

ఫిర్యుబిన్ ఢిల్లీ రాక

ఇండో-చైనా స్వరణ్‌సింగ్‌తో చర్చలు

న్యూఢిల్లీ, జూలై 12 : సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి ప్రముఖ రాజనీతిజ్ఞుడు శ్రీ సర్గేయ్ ఫిర్యుబిన్ అనుకోకుండా ఢిల్లీ వచ్చి విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకుని గంటన్నర సంభాషణలు జరిపారు.

ఈ చర్చలలో విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్. కౌల్, శ్రీ [illegible] కూడా పాల్గొన్నారు.

శ్రీ ఫిర్యుబిన్ [illegible] తిరిగివెడుతూ ఢిల్లీ [illegible] చైనాలో తాజా పరిణామాలు [illegible] ఆయన భారత నాయకులతో చర్చించారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు [illegible] ఇటీవల మాస్కోలో సోవియట్ నాయకులతో జరిపిన చర్చలను గురించి స్వరణ్‌సింగ్‌కు క్లుప్తీకరించారు. శ్రీ ఫిర్యుబిన్ మాస్కో వెళ్లడానికి ముందు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీనికూడా కలుసుకుని సంభాషణలు జరుపుతారు.

పంచాయతీరాజ్ చట్టం సవరణ

రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 12 :

ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌ల చట్టం సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడొక ఆర్డినెన్స్ జారీ చేసింది.

ఈ సవరణ ప్రకారం సాధారణ ఎన్నికలలో ఎన్నికయిన గ్రామ పంచాయతీ సభ్యుల పదవీ కాలం జూలై 11 వ తేదీనుంచి 5 ఏండ్ల వరకు వుంటుంది. అయితే తగు కారణాలను బట్టి ప్రభుత్వం సంవత్సరం మించకుండా ఈ పదవీకాలాన్ని పొడిగించవచ్చు. 1970 జూన్ 3 తో పదవీ కాలం ముగిసి, ఇంకా పదవిలో కొనసాగుతున్న సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ సభ్యులు పదవినుంచి వైదొలగుతారు. ఇటీవలి ఎన్నికలలో ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఇతర గ్రామ పంచాయతీసభ్యుల పదవీ కాలం 1970 జూలై 11 లో ప్రారంభమవుతుంది.

ఎన్నికలు జరగని గ్రామ పంచాయతీల విషయంలో ఎన్నికలు జరిగే వరకు గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యవర్గం అధికారాలు, విధుల నిర్వహణకు ఒక స్పెషల్ ఫీసర్‌ను కమిషనర్ నియమిస్తారు.

సమితులు, పరిషత్‌ల చట్టం క్రింద అనర్హుడైన వ్యక్తి, బహుళులను పంచాయతీ సమితుల నిధుల కింద ప్రభుత్వ ట్రెజరీలో జమ కడితే, ఆయన పంచాయతీ సమితి సభ్యత్వం కొనసాగుతుంది.

ప్రధాని పర్యటన

18 తేదీన యం హైదరాబాదు రాక

న్యూఢిల్లీ, జూలై 12 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 14 నుంచి కాశ్మీర్, పశ్చిమబెంగాల్, మైసూరు రాష్ట్రాలలో వారం రోజులు పర్యటిస్తున్నారు.

ఆమె 14వ తేదీన శ్రీనగర్ వెళ్లి 16కు రాజధానికి తిరిగి వస్తారు. 17వ కలకత్తా వెళ్లి 18వ తేదీన ఉదయాన హైదరాబాదు వచ్చి, అక్కడనుంచి కారులో మైసూరు వెళ్లి కొన్ని జిల్లాలలో పర్యటిస్తారు. 20వ మైసూరువారంలో జరిగే కొత్త కాంగ్రెసు సభలో పాల్గొని 20వ తేదీ సాయంకాలానికి రాజధానికి తిరిగి వస్తారు.

ఉపాధ్యాయుల పిల్లలకు ఉపకార వేతనాలు

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ పథకం

న్యూఢిల్లీ, జూలై 12: 1970.—71 విద్యా సంవత్సరంలో కేంద్ర విద్యా, యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ ఉద్యోగంలో వున్న ఉపాధ్యాయుల పిల్లలకు 500 ఉపకార వేతనాలు మంజూరు చేస్తుంది.

ప్రాథమిక, మాధ్యమిక, సెకండరీ పాఠశాలలు, వికలాంగుల పాఠశాలలు, శిక్షణ పాఠశాలలు, హయ్యర్‌సెకండరీ స్కూలు స్థాయి గల కళాశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల పిల్లలకు ఇది వర్తిస్తుంది. రక్షణ మంత్రిత్వ శాఖనిర్వహించే పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయుల పిల్లలకు కూడా ఈ ఉపకార వేతనం పథకం వర్తిస్తుంది.

ఈ ఉపకార వేతనం పొందడానికిగాను ఆ విద్యార్థులు 1970 మార్చిలో జరిగిన స్కూల్ ఫైనల్ లేదా పి. యు. సి. పరీక్షలలో కనీసం 60 శాతం మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై వుండాలి. 1969 డిసెంబర్‌లో జరిగిన ఇంటర్ స్కూల్ సర్టిఫికేట్ లో ఉత్తీర్ణులైన అభ్యర్థులను కూడా పరిశీలించడం జరుగుతుంది.

భారత్‌లో పరీక్షలో ఉత్తీర్ణులయి భారత పౌరులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఆ విద్యార్థి తల్లి లేక తండ్రి భారత్‌లో ఉపాధ్యాయులై ఉండాలి. వారి నెలసరి ఆదాయం 500 రూపాయలకంటె మించ కూడదు.

—:o:—

ఏథెన్స్, జూలై 12: గ్రీసులో పదకొండు మంది కమ్యూనిస్టులపై విచారణ పూర్తి అయింది. ఏథెన్స్ ముప్పయి మూడవ సైనిక న్యాయస్థానం వారికి శిక్ష విధించబడింది.

జీతాలపై కార్మికులకు సెలవు

శాసనం చేయడానికి రాష్ట్రానికి కేంద్రం అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 12 : ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పారిశ్రామిక సంస్థల యాజమానులు వీటా తమ కార్మికులకు తప్పనిసరిగా జీతంపై కొన్ని సెలవులను యివ్వాలని ఆదేశించడానికి సంబంధించిన చట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి యిచ్చింది.

ఈ అంశాన్ని కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి పత్రికా విలేఖరుల యింటరవ్యూలో వెల్లడించారు.

కేంద్రం అనుమతి లభించేరోగా ప్రతి సంవత్సరం ఫ్యాక్టరీ కార్మికులకందరికీ జీతంపై ఎనిమిది సెలవులు పొందడానికి ఒక సవరణను తేవడానికి గత శాసన సభ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఒకబిల్లు ప్రతిపాదించిందని మంత్రి చెప్పారు.

ఏటి వారికి ఎనిమిది సెలవుదినాలకంటె ఎక్కువ సెలవులు ఫ్యాక్టరీవారయినా యిస్తుంటే వారు దాని కొనసాగించాలని చెప్పి, శాసనంగా రూపొందించిన తరువాత కూడా మార్పు చేయ నవసరంలేదని ప్రతిపాదించిన బిల్లు యాజమాన్యాల ఆందోళనకు దారి కూడా మంత్రి చెప్పారు.

పస్తుతమున్న ఆర్థికపరిస్థితి సమస్యలు కలుపుకుంటే ఫ్యాక్టరీలో సెలవులు ప్రకటించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం కూడా ఆ బిల్లులో గందని అన్నారు.

తుంగభద్ర ఎగువ కాల్వకు నీరు

జూలై 15న విడుదల

అనంతపురం, జూలై 12 : తుంగభద్ర ఎగువ కాలువ కింద గల ఆయకట్టుకు తుంగభద్ర రిజర్వాయరు నుంచి జూలై 15వ నీరు వదలుతారని అనంతపురం జిల్లా కలెక్టరు జారీ చేసిన ప్రకటనవలనరించి తెలుస్తున్నది. మధ్య పెన్నార్ కింద ఆయకట్టు కూడా ఇందు చేరి ఉన్నది. 112500ల ఎకరాల మొత్తం ఆయకట్టు అది.

అనంతపురం జిల్లా పెనకచర్ల సమీపంలోగల మధ్యపెన్నార్‌నుండి మధ్యపెన్నార్ ఉత్తర, దక్షిణ కాలువలకు నీరు వదులుతారు, లోకలైజ చేసిన మాగాణి భూములలో నారు నుళ్లు పెంచడానికి వినియోగిస్తున్నారు.

మధ్యపెన్నార్ డాంలో తుంగభద్ర రిజర్వాయర్ నీరు రాగానే నాట్లు వేయడానికి వీలుగా రైతులు నారుమళ్లు పెంచుకోవడానికి వీలుగా ఏర్పాటు చేస్తున్నారు.

77 వేల ఎకరాల ఆయకట్టుకు మధ్య పెన్నార్. ఉత్తర, దక్షిణ, తాడిపత్రి బ్రాంచి కాలువల ద్వారా మధ్యపెన్నార్ నుంచి నీరు సప్లయిచేస్తారు.

ప్రపంచ సుందరి పోటీలు

కాంట్రెరాస్‌కు ప్రథమస్థానం

మైమాబీ (ఫ్లారిడా) జూలై 12: 20 సంవత్సరాల వయస్సుగల ఫ్యూర్టోరికన్ సుందరి మారిసల్ మలారెల్ కాంట్రెరాస్ గతరాత్రి ప్రపంచ సుందరిగా ఎన్నికయింది. గత పంచవత్సరం ప్రపంచ సుందరిగా ఎన్నికయిన ఫిలిప్పీన్స్‌కు చెందిన గ్లోరియాడీయాజ విన్న కాంట్రెరాస్ శిరస్సుపై ప్రపంచ సుందరి కిరీటాన్ని పుంచింది.

అమెరికాకు చెందిన డెబ్రాపెట్టాన్ ద్వితీయ స్థానాన్ని, ఆస్ట్రేలియాకు చెందిన జాన్‌జీలాండ్ తృతీయ స్థానాన్ని పొందారు.

ప్రపంచ సుందరిగా ఎన్నికయిన కాంట్రెరాస్‌కు 10వేల డాలర్ల నగదు, మరి పెక్కు యితర అవార్డులు లభిస్తాయి.

హిందీ వెడుకలు ఉన్న రాష్ట్రాల్లో త్రిభాషా సూత్రం విఫలం

హైదరాబాదు హిందీ ప్రచారసభ స్వాతంత్ర్యోత్సవ సభలో కేంద్ర విద్యామంత్రి వి. కె. ఆర్. వి. రావు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 12 :

ఎనిమిది సంవత్సరాలక్రితం రూపొందించబడిన త్రిభాషా సూత్రం హిందీ వాడుకలో ఉన్న రాష్ట్రాలలో విఫలమైనదని కేంద్ర విద్యామంత్రి డా॥ వి.కె.ఆర్.వి. రావు నిన్న ఇక్కడ అన్నారు.

హిందీ వాడుకలో ఉన్న రాష్ట్రాలలో బాలు హిందీ ప్రచార సభ 14వ స్వాతంత్ర్య ప్రాంతీయ భాషలు నేర్చుకోవాలన్న లక్ష్యంతో స్థానిక విద్యార్థులు [illegible] ఉత్సాహం లేనికూడా డా. రావు హైదరాబాదులోని ప్రాంతీయ ఇన్స్టిట్యూట్‌లో [illegible] తమ సందర్భంలో తాత్పర్యగంపన్న అశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

హిందీ వాడ

హిందూపూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ మునిసిపాలిటికి 1970—71 సంవత్సరమునకు స్టేషనరీ అర్టికల్సు సప్లయి చేయుటకు, మరియు ప్రింటింగ్ మరియు బైండింగ్ పనులు చేయుటకు సీల్డు టెండర్లను హిందూపూరు మునిసిపల్ శ్రేష్ఠరీ గారికి తేది 25—7—70 సా. 4 గంటల వరకు అందుకోబడి, అదే దినము సా. 4—30 గంటలకు తెరువబడును. టెండరు డాకుమెంట్లు కావలసినవారు హిందూపూరు మునిసిపల్ ఖజానాలో పెట్టు ఒకటికి రు. 2. చెల్లించి పొందవచ్చును.

ఐ. ఎల్. నరసింహం,
శ్రేష్ఠరి.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 39

గుంతకల్లు డివిజన్‌వారు యీ క్రింద వివరించిన పనులకొరకు తేది 1—7—70 నుండి 30—6—1971 వరకు కాలము వరకు "పీస్ వర్కు కాంట్రాక్టు మీద పనులు చేయుట మరియు సామగ్రి సప్లయి చేయుట"కు గాను తేది 27—7—1970 సా. 3 గంటలవరకు సీల్డు టెండర్లు అందుకోబడి, అదే దినము సా. 3—30 గంటలకు తెరువబడును.

[1] డోర్ [క్యు] అనంతపూరు మరియు కదిరి పర్మనెంటు వే సెక్షనులు చేసిన ప్రాంతము.

[2] డోర్ [సిల్] మదనపల్లి మరియు కలికిరి పర్మనెంటు వే సెక్షనులు చేసిన ప్రాంతము.

[3] డోర్ [ఎం] సాలెం మరియు చిత్తూరు పర్మనెంటు వే సెక్షనులు కాంసిన ప్రాంతము.

టెండరు డాకుమెంట్లు ఖరీదు పెట్టు ఒకటికి [తిరుగు బడరాదు] రు. 5 [అయిదు రూపాయలు మాత్రం] వంతున డివిజనల్ సేమ్యూల్ కోసరక్ కైత్ర్య,గుంతకల్లువారికి గాని లేదా యీ కైత్ర్యమారి యు స్టేషన్‌మాస్టర్ గారు, గాని చెల్లించి పొందిన భరీదు టెండరు ఫారములు అభ్యర్థనపై జతపర్చి, పంపవలెను.

టెండరు ఫారములు తేది27—7—70 గంటలు 12 వరకు జారీచేయబడును.

టెండరు ఫారము రు. 1000 [వెయ్యి రూపాయలు మాత్రం] అని లోనులకు కలిసిన మొత్తమును డివిజనల్ సేమ్యూల్, గుంతకల్లు వారివద్ద 27.7.70 సా. 1 గంట లోగా డిపాజిట్టు చేయవలెను.

డివిజనల్ సూపరింటెండెంట్,
[వర్క్సు]
గుంతకల్లు.

కాలరిప్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

క్రింద వివరించిన వస్తువులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి :

ఎక్స్‌యిరీ తేదీలు, లేదు	ఎక్స్‌యిరీ వివరములు	టెండరు ఫీజు	టెండర్లు స్వీకరించు ఆఖరు తేది	టెండర్లు తెరువు స్వీకరించు ఆఖరు తేది
D/SALT/70 Dt. 7-7-70	Dense White Crystalline Common Salt of High NACL 90% purity	Re 20	6-8-70	23-7-70

ఎక్స్‌యిరీ ఫారములు, వివరములను, స్పెసిఫికేషన్లను జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టువారినుండి లేదా ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 18, కైరతాబాద్ పోస్టు, మెహర్ మంజిల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్—4 (ఆం. ప్ర.) వారి నుండి పొందవచ్చును. పై తెలిపిన టెండరు ఫీజును లోనింగా లేదా మనియార్డరు ద్వారా చెల్లించవలెను. చెక్కులు అంగీకరించరు. ఈ డబ్బును తిరిగి ఇవ్వరు.

జనరల్ మేనేజర్,
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ పోస్టు,
(ఆంధ్రప్రదేశ్)

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 11/UBL of 7-7 1970

ఈ క్రింద తెలిపిన పనికి సీలువేసిన టెండర్లు తేది 27—7—1970 సా. 4 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా. 4.30 గంటలకు తెరవబడును.

వ నెం.	పని పేరు	మనూరు విలువ	ధరావతు మొత్తము	టెండరు ఫారం ఖరీదు
		రు.	రు.	రు.
1.	హాస్టలులో 30 ఆ. వ్యాసము గలిగిన ప్రస్తుతం ఉన్న మోటారు కంట్రాక్టరు యొక్క మోటారు యిల్స్, లేబరు వగైరాలతో ఒక బోరువెల్ ఏర్పాటుచేయుట.	3300	83	10

టెండరుఫారముల ఖరీదు. రు. 10—00 లను డివిజనల్ సేమ్యూల్, దక్షిణ మధ్య రైల్వే, హుబ్లీవారికి లేదా దక్షిణమధ్య రైల్వేమీది ఏ స్టేషనుమాస్టరుకుగాని చెల్లించి దరఖాస్తు పొందిన రశీదును, టెండరుఫారముల కొరకు పంపే అభ్యర్థనకు జతపర్చవలెను. (ఈ డబ్బును తిరిగి ఇవ్వరు.)

టెండరు ఫారములు 23—7—1970 తేది సా. 5 గంటలవరకు మాత్రమే జారీ చేయబడును. పోస్టు ద్వారా టెండరు ఫారములను పొందదలచిన కంట్రాక్టర్లు తమ అభ్యర్థనలను డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్సు), దక్షిణ మధ్య రైల్వే, హుబ్లీవారికి తగినంత ముందుగా పంపి, సకాలములో టెండరు ఫారములను పొందవలెను.

ధరావతు డబ్బును 27—7—70వ తేది సా. 3 గంటలలోగా చెల్లించవలెను.

అవసర మొత్తమునకు ధరావతు చెల్లించకుండా పంపించే టెండర్లు ఎట్టి పరిస్థితులో కూడ పరిశీలించక, వాటిని త్రోసివేయబడును.

డివిజనల్ సూపరింటెండెంట్,
హుబ్లీ.

ఏజెంట్లు కావలెను

1971 క్యాలెండర్లకు ఆర్డర్లు పొందుటకై ఆకర్షణీయమైన వరుసలమీద ఏజెంట్లు కావలెను. కమిషన్, పోస్టు రేటులోను, బోనస్ మరియు బహుమతులు కూడా యివ్వబడును. వివరములకు వ్రాయండి. ఉచితంగా పంపెదము. Jain Offset Printers' P. O. Box No. 208. Sivakasi, S. India.



బోడిపాలెం పంచాయతి

టెండరు నోటీసు

బాపట్లతాలూకా బోడిపాలెం పంచాయతీలో సైడ్ కాల్వలు త్రవ్వుటకు సీల్డు టెండర్లు ది. 20—7—70 తేది సా. గం. 3—00 వరకు పంచాయతీ కార్యాలయములో గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే స్వీకరింపబడి, గం. 4—00 లకు టెండర్లు తెరువబడును.

యస్టిమేటు రూ. 1590/—
ధరావతు రూ. 80/—

ఎ. గోపాలరావు,
గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

1970 లో మీ అదృష్టము

మీరు ఒక పొట్టుకార్డు నిండ తేనె పుష్పము పేరువైన వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. నేను మీకు రాబోవు వచ్చేండు వెలల్లో జరుగు ముఖ్య సమంటనలు అనగా వ్యాపారంలో లాభనష్టాలు, సర్వీసులో ప్రమోషన్ & ట్రాన్సఫరు, పిల్లల జననం, వివాహం, సుఖసంతోషాలుమరియు చెడు నక్షత్రాలకు కలిగించేయోగనివిధానములు: రు. 1—25లకే పంపెదము. పోస్టేజీ అదనం. ఒకదఫా చూచిన తృప్తి కెందుగల రు.

Pt. DEVDUTT SHASTRI
RAJ JYOTSHI (A P M)
P. B. 86, JULLUNDUR CITY.

ట యి నింగ్

రేడియో ఇంజనీరింగులో గవర్నమెంటు డిప్లొమో & సర్టిఫికేట్ కోర్సులకు అడ్మిషన్లు కలవు. గవర్నమెంటుచే (Regd) అయినది. బ్రిటిష్ రేడియో ట్రయినింగ్ సెంటర్, దుర్గ అగ్రహారం, విజయవాడ—2.

స్మృతి చిహ్నం

శ్రీమతి కమల : మాకు తెలుగు—నీడగా వుంటూవచ్చి 1953సం.లో స్వర్గస్థురాలై మాకు దూరమైపోయిన మా అమ్మగారి స్మృతి చిహ్నంగా....! సీతంరాజు త్రివిక్రమరావు, వరలక్ష్మి, బాలకృష్ణ, (హైదరాబాదు) రామారావు (మద్రాసు).

ఆంధ్రా యూనివర్సిటి

నెం. A IV(8)2421/70 తే. 4-7-70

టెండరు నోటీసు

వాల్తేరు, ఆంధ్రా యూనివర్సిటి కాంపస్ వందరి సీసింట్స్ ఏరియాలోగల ఆటోమాటిక్ వాష్‌ను గారేజీలుగా మార్చేందుకు సీలువేసిన టెండర్లు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటి, వాల్తేరువారికి 23—7—70 సా. 4 గంటల వరకు స్వీకరింపబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లను రూ. 4—00 లు వాటాలతో క్రింద చెల్లించి, దరఖాస్తుమీద రిజిస్ట్రార్ వారినుండి పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పైనాన్స్

ప్రకటన

ఉపాధ్యాయులకు ప్రత్యేక విజ్ఞప్తి: పదవీ విరమణ సమస్యపై సుప్రీం కోర్టులో, పేద సెలవుల అనంతరం స్టే విషయం విచారణకు రానున్నది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కూడా ఈ సమస్యపై రిట్స్ అడ్మిట్ అయి స్టే లు వచ్చియున్నవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిట్ దాఖలు విధానంలో కొత్త నిబంధనలు అమలుపరచుచున్నది. మారు న్యాయవాదుల సలహా పాటించు అవసరము. రిటైరు అయిన ఉపాధ్యాయులు, ప్రైవేటు సంస్థలలోని వారుకూడా రిట్ వేయు అర్హులు. జి.ఒ. 2919 ఎడ్యుకేషన్ కోర్టు స్టే పొందు చేయబడినందున, పదవిలో ఉన్నవారు తమ పదవి కొనసాగించుకొనుటయే గాక, పదవి విరమణ చేసినవారు తిరిగి ఉద్యోగం పొందవచ్చును. కొన్ని మేనేజమెంటులు రిటైరు అయినవారిని మరల చేర్చుకొనినట్లు తెలిసినది. కనుక రిటైరు అయిన ఉపాధ్యాయులందరు, త్వరపడి, ఖర్చులకు 50 రూపాయలు పంపి కోర్టు స్టే ఆర్డరు పొందవలసినది. ఈ పదవీ విరమణ సమస్యకై, సుప్రీంకోర్టు, హైకోర్టులలో మన వాదన, ప్రభుత్వ వాదన, న్యాయస్థానముల వైఖరి, ప్రభుత్వ విధానము, ప్రతి వాయిదారా కోర్టులలో జరుగు విషయములు ఉపాధ్యాయులందరకు, మా సంఘ సభ్యత్వం 25 రూపాయలు కట్టి పొందినవారికి ప్రత్యేకించి అందజేయబడును. రాజ్యాంగ నిర్దేశిత ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ఉన్నత న్యాయస్థానములలో స్వయంగా అనేక రిట్‌లు వేసి ప్రజా మన్ననలందుకొనిన, మా సంఘ గౌరవ అధ్యక్షులు శ్రీ ఎస్. భక్తవత్సలం, ఎం.ఎ. (రాజకీయ శాస్త్రము, రాజ్యాంగ శాస్త్రము), ఎల్.ఎల్.బి. సుప్రీంకోర్టు న్యాయవాదులు, పనిచేయుచున్నారు. 5వ బ్యాచ్ రిట్ వేయుటకు 25 జులై మ్యాంధిల్లీ వెళ్లనున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల వీరి సలహా పొందగలరు మా సంస్థ ద్వారా అందజేయబడును. పదవీవిరమణ ఉపాధ్యాయులకు, పేద వారికి సూచన ఉచిత సలహా, సహకారం. ఉపాధ్యాయులు సేవలో ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేయు మా సంస్థ సభ్యత్వం పొంది తమకు అప్పగించబడిన బాధ్యతలు.

గొరిపర్తి మాణిక్యాలు,
కార్యదర్శి,
అఖిలాంధ్ర ప్రీ సింగ్ అండు పెన్షనర్స్ అసోసియేషన్, పెదకాకాని,
గుంటూరు జిల్లా.

సమితులలో కో-ఆప్షన్ సభ్యత్వాలకు నామినేషనులు

విజయవాడ, జూలై 12: ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ సమితులలో కో-ఆప్షన్ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయబడినవి.

శ్రీకాకుళంజిల్లా కోటబొమ్మాళి సమితిలో రెండు సమితి స్థానాలు తొమ్మిది మంది, రెండు షెడ్యూల్డ్ కులాల సీట్లకు ఏడుమంది రెండు ఎస్.టి. స్థానాలకు, 14 మంది నామినేషనులు దాఖలు చేశారు.

పార్వతీపురం సమితిలోని రెండు సమితి స్థానాలకు శ్రీమతి తోటలక్ష్మి మేనమ్మ, శ్రీమతి అడపాకృష్ణమనాయుడు, శ్రీమతి పడాల యిందిరమ్మ, శ్రీమతి బొగ్గారపు నీలమ్మలు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం ఆరు స్థానాలకు 12 నామినేషన్లు దాఖలయినాయి.

కృష్ణాజిల్లా పైలవరం సమితిలోని ఆరు కోఆప్షన్ స్థానాలకు 20 నామినేషన్లు దాఖలయినాయి.

రెండు సమితి స్థానాలకు ఆరు నామినేషన్లు దాఖలయినాయి. శ్రీమతులు తలమేటి మహాలక్ష్మమ్మ, దగ్గుల కోటమ్మ, పొట్టిపాటి సీతారామమ్మ, గుంటుకోటి వెంకటమ్మ, అడ్డి కట్లు వెంకాయమ్మ, నందిగామ మరియమ్మ నామినేషన్లు దాఖలు చేశారు.

రెండు షెడ్యూల్డ్ కులాల స్థానాలకు ఆరుగురు నామినేషన్లు దాఖలు చేశారు. శ్రీయుతులు చేట్టుల వెంకటరత్నం, బత్తెలపాటి కాకికోటయ్య, నల్లమోతు అంజయ్య, పత్తిపాటి కోటయ్యలు నామినేషన్లు దాఖలు చేశారు.

రెండు గ్రామీణాభివృద్ధి స్థానాలకు తొమ్మిది నామినేషన్లు దాఖలయినాయి. శ్రీయుతులు కోటపాటి భాస్కరరావు, గుదెతిరుపతిరావు, గొల్లపూడి బసవయ్య, తల్లపిరెడ్డి నారాయణరెడ్డి, దగ్గుపల్లి మధుసూదనరావు, మల్లిడి కోటయ్య, ఎం. వి. మోహనరావు, ఆర్.ఎస్. పార్థసారథిరావు, ఐ. సత్యనారాయణరావులు నామినేషన్లు దాఖలు చేశారు.

ముమ్మిడివరం సమితిలోని ఆరు కోఆప్షన్ స్థానాలకు 39 మంది 41 నామినేషన్లు దాఖలు చేశారు.

రెండు మహిళా స్థానాలకు ఏడుమంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. రెండు షెడ్యూల్డ్ కులాల స్థానాలకు 12 మంది, రెండు గ్రామీణాభివృద్ధి స్థానాలకు 19 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

రెండు క్రిస్టియన్లకులకు నామినేషన్లు దాఖలు చేసిన వారి జాబితా:—

శ్రీమతి ముదునూరి వెంకటసుబ్బాయమ్మ, అకాశంశాంతి, శ్రీరాజాకాకర్లపూడి శ్యామలాదేవి, ముదునూరి సీతారత్నం, ఏడిద శేషాయమ్మ, కొడ్వూరి సత్యవతమ్మ, కోలసత్యవతి, తాడ సత్యవతి.

షెడ్యూల్డ్ కులాల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన వారి జాబితా:— బత్తి లంగాలు, కాశీ అప్పారావు, కాశీ కుచేలరావు, సుందరకృష్ణమూర్తి, వంతాడి సదాశివం, పైనారాయణమూర్తి, బడుగు వీరభద్రం, గిడ్డి వెంకటరత్నం, గిడ్డి వెంకన్న, కమిడి సత్యం, బూల సామేల్, గంటి సుబ్బారావు.

రూరల్ డెవలప్‌మెంటు స్థానములకు నామినేషన్లు దాఖలు చేసిన వారి జాబితా:—

పిల్లలమర్రి అచ్యుతరాములు, రెడ్డి కొండలరావు, ఏడిద చక్రపాణిరావు, నటుకుమిల్లి సుబ్బారాయుడు, జయంతి బుచ్చిరామశర్మ, గిరిగుప్పల రామకృష్ణారావు, దంటులూరి వెంకట నరసింహరాజు, నడింపల్లి వెంకటరామరాజు, ఏడిద వెంకటరామయ్య, కాశీ వెంకటరావు, నడింపల్లి వెంకట సత్యనారాయణరాజు, పెనుమర్తి వెంకట సుబ్బరాజు, గంతుల వెంకటేశ్వరరావు నడింపల్లి శ్రీరామరాజు, కంచర్లపాలెం సత్యనారాయణ, సానబోయిన సత్యనారాయణ, అంగాని సత్తిరాజు, కడియం స్వామినాయుడు నరిపెల్ల మూలపరాజు.

గుంటూరుజిల్లా

గుంటూరు జిల్లా మాచెర్ల పంచాయితి సమితి కోఆప్షన్ సభ్యుల ఎన్నిక కొరకు నామినేషన్లు దాఖలు చేసిన వారి జాబితా:—

రెండు జనరల్ స్థానములు: నల్లపాటి కోటయ్య, నల్లపాటి పేరయ్య, జాలకంటి నాగిరెడ్డి, కోకా శివరామయ్య, జాలకంటి అంజనీయరెడ్డి.

రెండు మహిళల స్థానములు: ఎం. రుక్మిణమ్మ, గడి సీతారామమ్మ, కూరాకుల కోటమ్మ, తిరుపతి జానకమ్మ.

రెండు హరిజనుల స్థానములు: దార్ల రామదాసు, కుక్కమూడి చినసాగయ్య, దొడ్డి శ్రీరాములు, యెలికల పానకయ్య.

గుంటూరు జిల్లా పిరంగిపురం పంచాయితి సమితికి కో—ఆప్షన్ చేసుకొనవలసిన ఆరు స్థానములకు ఆరు నామినేషన్లు మాత్రమే దాఖలు చేయబడినాయి

శ్రీ వొడ్డల కొటిరెడ్డి, శ్రీ పెనుమలపాటి ఎలమందయ్య, శ్రీ పరగటి కోటయ్య, శ్రీ పలుకూరి వెంకయ్య, శ్రీమతి గొర్లి వెంకట రమణమ్మ, శ్రీమతి యేరువ వేణమ్మ.

ఒంగోలు జిల్లా

ఒంగోలుజిల్లా సంతమాగులూరు పంచాయితి సమితి 6గురు కోఆప్టెడ్ సభ్యులకుగాను యీ క్రింది వారు 6గురు మాత్రమే నామినేషను పత్రములు దాఖలు చేసినారు. అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు దాఖలు చేసినందున, అవి యన్నియు సరిగా ఉన్నందున పంచాయితి సమితి క్రింది వారు కోఆప్షను సభ్యులవుతారు.

స్త్రీల ప్రత్యేక స్థానములు:—శ్రీమతి బందారుపల్లి విజయలక్ష్మి, శ్రీమతి బిళకొల్లు పిచ్చమ్మ.

షెడ్యూలు కులములు:— శ్రీ గరిగెల పెద్దయ్య, శ్రీ మెగలోటు వెంకట సుబ్బయ్య

గ్రామీణ అభివృద్ధి కార్యక్రమములు: శ్రీ గుడ్డం రామిరెడ్డి, శ్రీ బందారుపల్లి కోటయ్య.

కర్నూలు

కర్నూలు పంచాయితి సమితి కో—ఆప్షన్ సభ్యుల ఎన్నికలకుగాను క్రింది వారు నామినేషన్ పత్రములను బి.డి.ఒ. శ్రీ శివారెడ్డికి అందజేశారు. సమితికి ఆరుమంది సభ్యులను కో—ఆప్టు చేసుకోవలసి వున్నది. దాదాపు 14 నామినేషన్‌లు దాఖలు చేయబడినవి. శ్రీయుతులు బి. చిన్నా రెడ్డి, శ్రీ లోకిరామిరెడ్డి, ఎం. నాగిరెడ్డి, ఆర్. కృష్ణమూర్తి, పాండురంగారెడ్డి, ఎస్. లింగప్ప,శేషన్న, నరసింహుడు, లక్ష్మన్న, మెర్సిన్, శ్రీమతి లక్ష్మమ్మ పి. నాగమ్మ, వెంకటరంగమ్మ, సుంకమ్మ.

ఉపసంహరణ జూలై 17: ఎన్నికలు జూలై 18వ జరుగును. సమితిలో మొత్తం 51 మంది సభ్యులు కలరు. పెద్దపురం, దిన్నెదేవరపాడు, బస్తీపాడులో ఎన్నికలు జరుగవలసి వున్నది. కామవరపు గ్రామంలో జూలై 14 న జరుగు తుంది.

ఆళ్ళగడ్డ తాలూకా ఎం. వి. నగర్ పంచాయితి సమితిలో ఆరు మంది సభ్యులకుగాను తొమ్మిదిమంది నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. శ్రీమతి [illegible] శ్రీ [illegible] తిమ్మారెడ్డి, [illegible] పి. ఎల్. నారాయణ చేశారు. (స్వ.వి.)



నౌకాదళాధిపతి అడ్మిరల్ ఎస్. ఎం. నందా జులై 4వ హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నప్పటి దృశ్యం

రాష్ట్ర వార్తలు

గిరిజన రైతులకు పరపతి సౌకర్యం

పాతపట్నం ఏజెన్సీలో

సారవకోట, జూలై 12: శ్రీకాకుళం జిల్లా పాతపట్నంఏజన్సీ ప్రాజెక్ట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సంఘం డైరెక్టర్లు, పెక్కిలి పబ్లిక్ కలెక్టరు కార్యాలయంలో అధ్యక్షుడు పబ్లిక్ కలెక్టరు శ్రీ టి. మునివెంకటప్ప అధ్యక్షతన సమావేశము "పెక్కిలి, పాతపట్నం, సాంపేట తాలూకాలలోని గిరిజన రైతులకు విత్తనములు, ఎరువులు, వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ప్రథమ దశలో రు 55 వేలు ఋణాలు క్రింద యివ్వడానికి మంజూరు చేశారు.

రాజోలులో కుటుంబ నియంత్రణ

రాజోలు, జూలై 12: రాజోలు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడుచున్న ట్యూబెక్టమీ శిబిరపు ప్రచారం నిమిత్తం కుటుంబ నియంత్రణ శాఖ ఆధ్వర్యములో భరతనాట్యంలో విఖ్యాతి నార్జించిన శ్రీ కొరడ వరసింహారావు కూచిపూడి పద్ధతులో భరతనాట్య ప్రదర్శనము జరిపారు. రాజోలు ట్యూబెక్టమీ శిబిరంలో ఇంతవరకు 462 శస్త్రచికిత్సలు జరిగినాయి. డాక్టర్ హెచ్. ఎస్. గోపాలరావు శ్రీమతి గోపాలరావు ఆపరేషనులను చేయుచున్నారు. నిర్ణయించుకొనబడిన 500 ఆపరేషనులు ఈ నెలాఖరులోగా పూర్తికాబడగలవని కేంద్ర ప్రభుత్వపు గ్రాంటు ద్వారా రాజోలులో ఒక లక్ష రూపాయల వ్యయంతో కుటుంబ నియంత్రణ భవనము నిర్మాణము కాగలదని డాక్టరు గోపాలరావు తెలియ జేశారు.

తిరుపతి పట్టణ లయన్స్ క్లబ్

కర్నూలు, జూలై 12 : కర్నూలు పట్టణ లయన్సు క్లబ్ మాజీ అధ్యక్ష కార్యదర్శుల వదలివీడ్కోలు కార్యక్రమం లయన్ డాక్టరు సి. మణి మోహనరావు అధ్యక్షతన జరిగింది. లయన్ కె. సుబ్రహ్మణ్యం స్వాగతం తెలిపారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు.

తర్వాత మాజీ కోశాధ్యక్షుడు లయన్ పి. జగన్నాథరావు నూతన అధ్యక్షుడు లయన్ యు.ఆర్. సిద్ధేశ్‌కు, కార్యదర్శిగా లయన్ కోదండరామయ్యను ప్రమాణ స్వీకారం చేయించినారు. శ్రీ పి. షడగోపన్ వందనసమర్పణం చేశారు. (స్వ.వి.)

మాగల్లులో ఉత్సవవిగ్రహాల అపహరణ

నందిగామ, జూలై 12: నందిగామ తాలూకా మాగల్లులో శ్రీ రుక్మిణి సత్యభామా సహిత మదన గోపాలస్వామి, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయములలో జూన్ 27 వ తేదీ అర్ధరాత్రిదొంగలు ప్రవేశించి ఉత్సవ విగ్రహములు శేషవాహనం, మకర తోరణములు వగైరా సుమారు ఆరువేల రూపాయల విలువగలవి అపహరించారని సర్పంచ్ చెరుకు మల్లి వెంకటప్పయ్య తెలియ జేస్తున్నారు.

పోలీసు పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు

పాల్వంచలో సంఘటన

కొత్తగూడెం, జూలై 12 : కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఎదురుగా పాల్వంచపట్టణ సోమవారం రాత్రి హోటలు పని వారికి, హోటలు కాపాదారుల మధ్య జరిగిన కొట్లాటలో ఒకరు మరణించారు. అందుకు గురికి గాయాలయినాయి.

గాయపడినవారిని ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

పందిళ్ళపల్లి పాఠశాలప్రతిభ

పందిళ్ళపల్లె, జూలై 12 : గిద్దలూరు తాలూకా పందిళ్ళపల్లె గ్రామపు ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు గత ఏప్రిల్ 1970 లో జరిగిన పబ్లిక్ పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణులయ్యారు. స్థానిక గ్రామపెద్దలు జహీరంగయ్య జరిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. అబ్దుల్ సుబహాన్ తదితర ఉపాధ్యాయులు కృషిని కొనియాడారు.

కృష్ణాజిల్లాలో ట్యూబెక్టమి శిబిరాలు

బందరు, జూలై 12: 1970 డిశంబరులోగా విజయవాడ, అవనిగడ్డ, కైకలూరులలో మూడు ట్యూబెక్టమి శిబిరాలు నిర్వహిస్తారు. ఈ శిబిరాలలో రెండు వేలమందికి శస్త్ర చికిత్సలు చేస్తారని కృష్ణాజిల్లా కుటుంబ నియంత్రణాధికారి డాక్టర్ రామరాజు వెల్లడించారు.

అవనిగడ్డ సమితిలో కుటుంబ నియంత్రణకు సంబంధించిన పరిశీలన జరుపడం జరిగిందని, ఆగస్టు 15 తదుపరి నెలకొల్పనున్న శిబిరం ట్యూబెక్టమీ చికిత్స చేయించుకోవడానికి అరువందల మంది మహిళలు ముందుకు వచ్చారని కోడూపరు ప్రాథమిక కేంద్ర ఆరోగ్య అధికారి డా: కృష్ణమూర్తి చెప్పారు. మరింత ఎక్కువగా మహిళలు ముందుకు వస్తున్నారని అవనిగడ్డలో నెలకొల్పే యీ శిబిరంలో చేయుమంది వరకు శస్త్ర చికిత్స చేయించుకోవడం జరుగ వచ్చునని ఆయన (స్వ.వి.)

యుగ సంగీతం ఆవిష్కరణ

పైగ బరుల కవితా సంపుటి

విజయవాడ, జూలై 12: విశాలాంధ్ర ప్రచురణాలయం వేడుకైన జరిగిన సభలో కొత్తగా ప్రచురించిన "పైగంబరులు" కవితా సంపుటి 'యుగ సంగీతం'ను శ్రీ గజ్జెల మల్లారెడ్డి ఆవిష్కరించారు. యువకవులలో ప్రబలిపోయిన అనుకరణ దోరణులను శ్రీ మల్లారెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. పైగంబరులు అటువంటి ప్రమాదకర దోరణులకు దూరంగా వుండవలసిందిగా కోరారు. శ్రీయుతులు వెంకట్రామయ్య, సభకు అధ్యక్షత వహించగా, కర్లోలానికి గురైవున్న ఆధునిక సాహితీ రంగంలో పైగంబరులు ఉపయోగకరమైన కవితను సృష్టించారని చెప్పారు. అభ్యుదయ కవితోద్యమానికి "పైగంబరులు" కృషి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. శ్రీ అనిసెట్టి మాట్లాడుతూ, పైగంబరుల కవితను చూస్తేతనకు యువతరంపైన మంచి విశ్వాసం కలుగుతున్నదని అన్నారు.

శ్రీ ఏటుకూరి బలరామమూర్తి ప్రసంగిస్తూ కవితకు శిల్పం ప్రధానమని చెబుతూ పైగంబరులకు నిర్దిష్టమైన అభిప్రాయాలు, లక్ష్యాలు వున్నట్లు ఈ పుస్తకంవల్ల తెలుస్తున్నదన్నారు.

కథారచయిత డా: పరుచూరి రాజా "పైగంబరులను" సభకు పరిచయం చేశారు. పైగంబరులుగా పర్చిన శ్రీ ఎమ్. కె. సుగమ్‌బాబు, దేవిప్రియ, కిరణ్‌బాబు, వోల్గా కమలాకాంత్ స్వీయకవితాగానం చేశారు.

—:o:—

కొత్తగూడెంలో వాసెక్టమి చికిత్స

ఖమ్మం, జూలై 12: కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో ట్యూబెక్టమీ చికిత్సలు చేస్తున్నారు. రోజు 10 శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. శస్త్రచికిత్స చేయించుకున్న ప్రతివ్యక్తికి ఉచిత భోజనంకాక రు 15లు కూడా యిస్తున్నారు.

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సాతో చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు కారుతుందా? అమోఘమైన చికిత్స ఎంతమాత్రము కాలయాపనచేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారితీసి-శస్త్ర చికిత్స తప్పనిసరి కావచ్చును. సకాలంలో హెడన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన అర్శమొలల మూలశంక నివారణము. 108 దేశాలలో పైన్నుండి అందరూ శిఫారసు చేస్తున్నారు. హెడన్‌సా తీవ్రంగా గుదాన్నిచ్చి బాధను దురదను తగ్గించి తేస్తుంది-నివారణము ఎంతమాత్రము కష్టమని పించదు. హెడన్‌సాలో ఉండే అమోఘమైన మందులు సామర్థ్యంగా గుదాన్ని కలిగించి రక్త శంకలను మటుమాయం చేసి ఆరోగ్యకరమైన టిష్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది గమనించండి. మూలశంకతో సతమతమవుతూ హెడన్‌సా చికిత్స తీసుకుంటే మిమ్మల్ని శస్త్ర చికిత్స అవసరం వుండదు!

హెడన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

సరియైన అర్శమొల మూలశంకకు అతుకులుగా ఇండియాలో ఏకైక తయారు చేయబడుతున్నది.

ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి స్ట్రీట్
మద్రాసు-1.

క్రింద పొందిన కూపన్ ఎంతగానో ఉపయోగపడుతుంది.



నంద్యాల పురపాలక సంఘము

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము
సెక్షను 81, 83 మరియు 85 ననుసరించి

ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా 1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము లోని సెక్షన్లు 81, 83 మరియు 85 ననుసరించి పరిశీలనకు పరిచయపడిన విధంగానూ అనుసరించి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు 18—4—1970తేది నెంబరు 293గల ప్రభుత్వ ఉత్తర్వులో గల దేశానుసారముగా నంద్యాల మునిసిపాలిటీలోగల ఇండ్లు, భూములపై ఈ క్రింద నూచించిన రేట్లు ప్రకారము 1—10—70 తేదీనుండి అర్ధ సంవత్సరమునకు వారి ఆస్తి పన్నులు మూలధనపు విలువ (Capital value) ప్రాతిపదికపైనను మరియు సంవత్సరపు వారి అద్దె విలువ ప్రాతిపదికపైనను విధించుటకు నంద్యాల పురపాలకసంఘమువారు 30—6—70వ తేదీన 85 నెంబరుగల తీర్మానమును తీర్మానించియున్నారు.

ప్రత్యేకముగా వ్యవసాయపు నిమిత్తము ఉపయో

దేశరక్షకులు భద్రంగా ఉన్నారు

కాశ్మీర్ అగ్రస్థావరాలలో పర్యటనానంతరం

రక్షణశాఖ సహాయమంత్రి మహీదా వెల్లడి

శ్రీనగర్, జూలై 12: దేశరక్షకుల రక్షణకు ఇప్పుడు గట్టి ఏర్పాట్లు జరిగాయని, సైనికులు మంచి నిబ్బరంగాను, సర్వసన్నద్ధంగాను ఉన్నారని, రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ ఎన్. ఎస్. మహిదా నేడు ఇక్కడ చెప్పారు.

కాశ్మీర్‌లోని అగ్రస్థావరాలలో విస్తారంగా పర్యటించి వచ్చిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు.

"సరిహద్దుల భద్రత కోసం ఎలాంటి త్యాగం చేయడానికైనా ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు సన్నద్ధంగా వున్నది. అవసరమైతే ఇంతకు మన్నాళ్లు జాడా చేసుకుంటుంది.

కాశ్మీర్ భారత్‌నుంచి విడిపోతుందన్న కథనాలను శ్రీ మహిదా ఖండించారు. "కాశ్మీర్ భారతదేశం. అది భారత్‌లో అంతర్భాగం"అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో అస్థిరత వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నవారికిమంత్రి హెచ్చరిక చేశారు.

"సహనాన్ని బలహీనతగా అపార్థం చేసుకోకూడదు. హత్యాకాండ్రత్యం పేరులో వేరు బాటుమ గూర్చి మాట్లాడితే సహించే విలులేదు"అని ఆయన స్పష్టం చేశారు.

యుద్ధ విరమణరేఖకు ఆవలివుంచి "రజాకార్లు" క్రమంగా కాశ్మీర్‌లో ప్రవేశించే అవకాశం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ మహిదా తెల్పారు. "వారు వచ్చినట్లయితే గతంలో మాదిరిగానే బాగా తన్నులు తిని వెడతారు"అని కూడా ఆయన అన్నారు.

తమకు తెలిసినంతవరకు రాష్ట్రంలో నేరాలూలు పరిస్థితులను దెబ్బతీసే సంఘటనలేవీ పెద్దఎత్తున జరుగలేదని శ్రీ మహిదా చెప్పారు.

రాష్ట్రానికి ఆంతరంగికంగా ఎలాంటి ప్రమాదం లేదనీ, కొన్ని ఇతర రాష్ట్రాలతోకంటే కాశ్మీర్ ఇప్పుడు సుస్థిరంగా ఉన్నదనీ మరొక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

అమెరికా, చైనాలనుంచి ఇప్పుడు సోవియట్‌యూనియన్‌నుంచి పాకిస్తాన్ ఆయుధాలు సేకరిస్తూండడం గూర్చి ప్రశ్నించగా "ఎప్పటికైనా మన బలం మైనే, మనం స్వయంపై ఆధారపడి తీరుతుంది" అని ఆయన సమాధానం చెప్పారు.

భారతదేశంలో ఏ పార్టీ "కాశ్మీరీల హక్కుల, ప్రయోజనాలు పరలోకానికి దత్తం చేయడం" అని మరొక ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఆయన అన్నారు.

భారత రక్షణశాఖ సైంటిఫిక్ అడ్వయిజరుగా నియమితులైన డాక్టర్ బి.డి. నాథ్ చౌదరి, వీరు ఇంతవరకు ప్రధానిగా సంస్థ సభ్యులుగా వున్నారు.

పమ్మెకు విద్యుత్ పనివారి నిర్ణయం

నిజామాబాద్, నిర్మల్ జిల్లాలలో ఏర్పాటు

హైదరాబాద్, జూలై 12 : విద్యుత్ బోర్డు తెలంగాణా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గం అత్యవసర సమావేశం జరిగింది.

నిజామాబాద్ నిర్మల్ జిల్లా శాఖలవారు జూలై 15నుంచి నిరవధిక సమ్మె ప్రారంభిస్తారని తీర్మానం చేశారు.

శ్రీ జి.కె. కుమార్‌ను నిర్మల్‌లో ఉంచాలని రాష్ట్ర విద్యుత్ బోర్డు అధ్యక్షుని ఉత్తర్వులను సూపరింటెండింగ్ ఇంజినీరు అమలుపరచేవరకు సమ్మె సాగిస్తారు.

---:o:---

కట్టబొమ్మన్ శిలావిగ్రహం

కయత్తార్‌లో జులై 16న ఆవిష్కరణ

మద్రాసు, జూలై 12: బ్రిటిష్ వారితో పోరాడి ఉరితీయబడిన తమిళ వీరుడు వీర పాండ్య కట్టబొమ్మన్ శిలావిగ్రహాన్ని జూలై 16న తిరునల్వేలికి 18 మైళ్ళ దూరంలో వున్న కయత్తార్ వద్ద పార్లమెంటు సభ్యుడు శ్రీ కామరాజ ఆవిష్కరిస్తారు.

సుప్రసిద్ధ చలన చిత్ర నటుడు శివాజీ గణేశ్ ఆ శిలావిగ్రహాన్ని తంజావూరు చేరుస్తారు. బ్రిటిష్‌వారు కట్టబొమ్మన్‌ను ఉరితీసిన స్థలంలో ఈ శిలా విగ్రహాన్ని వుంచుతారు.

---:o:---

నందాదేవి శిఖరారోహణ

గుజరాత్ బృందం యత్నం

న్యూఢిల్లీ, జూలై 12: నందాదేవి శిఖరారోహణకు బయలుదేరిన గుజరాత్ బృందం శిఖరారోహణ మార్గంలో నాల్గవ శిబిరానికి బయలుదేరి వెళ్ళినట్లు ఇక్కడ ఎవరెస్ట్ విజేత్‌కమాండర్ ఎం. ఎస్. కోహ్లీకి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

హైదరాబాదులోని రవీంద్రభారతిలో 5 వ తేదీన జరిగిన "మిత్రలాభం" నృత్య నాటిక ప్రదర్శనకు మహిళా సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి రోడా మిస్త్రీ అధ్యక్షత వహించారు.

కేరళ ఎన్నికలలో పార్టీ చిహ్నాలు

కాడి జోడెద్దుల చిహ్నం వాడకంపై ఆంక్ష

కొచ్చిన్, జూలై 12: కేరళలో జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో కనిపించే ఎన్నికల చిహ్నంలో సుపరిచితమైన కాడి, జోడు ఎడ్లు చిహ్నం ఉండదు.

కాంగ్రెసు పార్టీకి చెందిన ఈ ఎన్నికల చిహ్నాన్ని వినియోగించుకునే హక్కును గూర్చి శ్రీ జగజ్జీవనరాం నాయకత్వంలోని కాంగ్రెసు పార్టీ, శ్రీ ఎస్. నిజలింగప్ప నాయకత్వంలో ఏ కాంగ్రెసు పార్టీ వివాదానికి దిగిన కారణంగా ఆ చిహ్నాన్ని ఎవరికీ ప్రత్యేకించడం లేదని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి. సేన్‌వర్మ తెల్పారు.

ఈ వివాదంపై ప్రస్తుతం తాము విచారణ జరుపుతున్నామనీ, తీర్పు ఎప్పుడు ఇవ్వగలిగేది ఇప్పుడు చెప్పలేమనీ, కూడా ఆయన అన్నారు.

స్వేచ్ఛగా వినియోగించుకోదగు చిహ్నం నుంచి రెండు కాంగ్రెసు పార్టీలు తమకు తోచిన వాటిని ఎన్నుకోవచ్చు.

దూరప్రాచ్యంలో బ్రిటిష్ సేనల కొనసాగింపు

బ్రిటన్ నిర్ణయం పట్ల అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్ హర్షం

లండన్, జూలై 12: ఆగ్నేయాసియాలో తన సైనిక దళాలను 1971 తర్వాత కూడా వుంచడానికి బ్రిటన్ సంకల్పించడం పట్ల అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రోజర్స్ హర్షం ప్రకటించారు.

రోజర్స్ సైగాన్, టోక్యోలను సందర్శించి స్వదేశానికి తిరిగి వెడుతూ లండన్‌లో ఆగి బ్రిటిష్ నాయకులతో చర్చలు జరిపారు.

ఆసియాలో బ్రిటిష్ దళాల కొనసాగింపు విషయమై ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలేషియా, సింగపూర్ ప్రభుత్వాల అభిప్రాయాలను తమ రక్షణ మంత్రి త్వరలో తెలుసుకొనగలరని బ్రిటిష్ విదేశాంగ మంత్రి హోమ్, రోజర్స్‌తో చెప్పినట్లు తెలియవచ్చింది.

శ్రీ రోజర్స్ నిన్న ఇక్కడ పత్రికల వారితో "మాట్లాడుతూ, పశ్చిమాసియా సమస్యపై అమెరికా చేసిన ప్రతిపాదనలపై రష్యా, తూర్పు అరబ్బు సమాధానం రావడం లేదని భావిస్తున్నామని, నాకు ప్రస్తుతం మాస్కోలో చర్చలు జరుపుతున్నారనిఎన్నారు.

పశ్చిమాసియా సమస్యపై సంప్రతింపులు త్వరలో ప్రారంభమయ్యేటట్లు చూడాలని అమెరికా ప్రయత్నిస్తున్నదని, సంభాషణలు త్వరలో ప్రారంభం కావడానికి అక్కడ కార్యాల విరమణ ఎంతగానో తోడ్పడగలదని ఆయన చెప్పారు.

ఇండో చైనా పరిస్థితి

కంబోడియాలో లాన్‌నాల్ ప్రభుత్వం నిలద్రొక్కుకోగలదని తాము నమ్ముతున్నామని ఆ ప్రభుత్వానికి ప్రజల మద్దతు కలదని రోజర్స్ చెప్పారు. కంబోడియా ప్రభుత్వం దక్షిణ వియత్నామ్ సేనలపై అధికంగా ఆధారపడివున్నదని, అందుచేత అది ఎంతకాలం గట్టిగా నిలబడగలదో తాను చెప్పలేనివిలన్నారు. కంబోడియా ప్రభుత్వానికి సహాయం పంపడానికి 10 లక్షల దక్షిణ వియత్నామ్ సేన సిద్ధంగా వున్నదన్నారు.

ఇదిలావుండగా కంబోడియా రాజధాని నాంపెన్‌కు 90 కిలో మీటర్ల దూరంలో గల విలాసయాత్రా కేంద్రమైన కిరిరాయ్ అనే పట్టణం నిన్న శీఘ్రపోరాటానంతరం వియత్నాంగెరిలాల వశమైనట్లు నాంపెన్‌లో ప్రకటించబడింది.

ఈపట్టణంలో వున్న రెండు బెటాలియన్‌ల కంబోడియాసేన ఏమైనదీ తెలియ రాలేదు. ఈపట్టణం వియత్నాంగెరిలా వశం కావడంతో నాంపెన్‌కు, కాంపాంగ్‌సాయ్ (సిహనౌక్‌విల్) మధ్యగల ప్రధాన రహదారి మూసివేయబడింది.

తాయ్‌లాండ్ అప్రమత్త

బ్యాంకాక్, జూలై 12: తాయ్‌లాండ్, కంబోడియా సరిహద్దులలో వియత్నాంగెరిలాలు సైనిక స్థావరాలు నెలకొల్పుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు ఇక్కడకు వార్తలువచ్చిన దృష్ట్యా తాయ్‌లాండ్ ప్రభుత్వం అప్రమత్తంగా వుంటున్నది.

తాయ్‌లాండ్ సరిహద్దులలో రాత్రిపూటవస్తుగుడి తిరుగు తున్నవని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

---:o:---

ఢిల్లీలో రాష్ట్రపతి భవనంపై దాడి

వ్యభిచారాన్ని నడుపుతున్నారనే నేరంపై ఒక ఉద్యోగి అరెస్ట్

న్యూఢిల్లీ, జూలై 12: ఇక్కడ ఒక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన అతిథి భవనంపై సి. ఐ. డి. పోలీసులు దాడి చేసి అతిథి సత్కారాలు నిర్వహించే ఒక ఉద్యోగిని అరెస్టు చేశారు.

అతిథి భవనంలో తమ ఉంటున్న భాగంలో వ్యాపారంగా వ్యభిచారాన్ని నిర్వహిస్తున్నారనే నేరారోపణపై ఈ ఉద్యోగిని అరెస్టు చేశారు.

ఈ ఉద్యోగితోపాటు 18, 23 ఏళ్ళ వయస్సుగల ఇద్దరు బాలికలు, 35 ఏళ్ళ ఒక స్త్రీ, ఒక స్కూటర్ డ్రైవర్‌ను కూడా అరెస్టు చేశారు.

వ్యభిచార నిరోధ చట్టం క్రింద ఈ నమోదుగురిపైన నేరం మోపారు.

యూనిట్ ట్రస్ట్ 7.2% డివిడెండ్ పంపిణీ

బొంబాయి, జూలై 12 : 1969-70 సంవత్సరానికి యూనిట్ ట్రస్ట్ 7.2శాతం డివిడెండ్ ప్రకటించింది.

ఈ డివిడెండ్ పత్రాలను సెప్టెంబర్ మొదటి వారం నుంచి పంపుతామని యూనిట్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఆర్. ఎన్. భట్ చెప్పారు.

యూనిట్ ట్రస్ట్‌లో పెట్టుబడి పెట్టిన వారి సంఖ్య ఇప్పటికి 3,33,000 మంది పెట్టుబడి రు. 77.44 కోట్లు.

68-69లో డివిడెండ్ 7.1 శాతం అంతకుముందు సంవత్సరం 7శాతం చొప్పున డివిడెండ్ ప్రకటించారు. యూనిట్ ధరలు ఈ నెలలో రు. 10.50 ఉన్నవి. క్రితం సంవత్సరం ఇదే నెలలో యూనిట్ ధరలు 10.20 ఉన్నవి. పెట్టుబడులు యూనిట్‌లకు మరుసటి ఇష్టి నికరం ఒకటి ప్రవేశ పెడుతున్నామని, దీని ప్రకారం యూనిట్లకు పెట్టిన పెట్టుబడి మరుసటి యూనిట్ల కొన్న ఉపయోగపడుతుందని శ్రీ భట్ చెప్పారు.

శరణార్థుల పునరావాస కార్యక్రమంలో మందకొడి

కార్మికమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి

అసంతృప్తి : కేంద్రం అసహాయం వెఖరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 12 :

తూర్పు పాకిస్తాన్, బర్మా శరణార్థుల పునరావాస కార్యక్రమం సంతృప్తికరంగా సాగడం లేదని కార్మిక పునరావాస మంత్రి శ్రీ జి సంజీవరెడ్డి పేర్కొన్నారు.

కేంద్రం పైఖరి రాష్ట్రాలకు తప్పనిసరిగా ఉండడం లేదని మంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తూర్పు పాకిస్తాన్ శరణార్థుల పునరావాసానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన వివిధ పథకాలకు కేంద్రం మొత్తాలను త్వరగా మంజూరు చేయడం లేదని పత్రికా విలేకరుల ఇంటర్వ్యూలో మంత్రి శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

వేలు ఎకరాల భూమిని సాగుచేసి మధ్యతరగతి చెరువుకు త్రవ్వాలన్నది ఒక ప్రతిపాదన. రోజుకి ప్రాంతాల రోడ్లు మరమ్మతులకు నిధులు మంజూరు చేయలేదని అన్నారు. అవి చాల ఆధ్వాన్న స్థితిలో ఉన్నాయన్నారు.

పశ్చిమాలో ప్రస్తుతం తూర్పు పాకిస్తాన్ శరణార్థులు వేలు కుటుంబాల వారు ఉన్నారని మరొక అంచనాలు వారు ఉన్నారని తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం చేబూనిందన్నారు. ఇంతవరకు పాలగు బోరు బావులు త్రవ్వారు. ప్రతి బోర్ బావికి రు. 60 వేలు ఖర్చు అవుతుంది. అవసరమైన పనిపాయాలు కూడా లేకపోవడంతో రాష్ట్రాన్ని విడనాడవలసుకున్న శరణార్థులకు యీ పథకాలు కొంత సంతృప్తిని కలుగజేశాయి.

శరణార్థుల పునరావాసం కోసం రూపొందించిన పథకాలు అన్నీ త్వరగా అమలు జరిపితే పునరావాస సమస్య తేలికగా పరిష్కారమవుతుందని, శరణార్థులు వారి కాళ్లపై నిలబడగలగుతారని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా మంత్రి చెప్పారు.

బర్మా శరణార్థుల విషయంలో యితర రాష్ట్రాలకు లభ్యమవుతున్న మొత్తాలు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం తీరాలుంచడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థికచిక్కులలో యిది ఒకటన్నారు. శరణార్థుల పునరావాసానికి సంబంధించిన పథకాలు త్వరితంగా పరిష్కరించవలసిందిగా కేంద్రానికి విన్నవించడం జరిగిందని అన్నారు.

బర్మా కాందిశీకులకు పని కల్పించడానికి విశాఖపట్నం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో రెండు వందల ఎకరాలలో కాఫీ తోటను ప్రారంభించాలన్న ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న తమ్మారు చేసే పథకం సంగతి కలదన్నారు. ఈ రెండు పథకాలలో వేయి మంది కుటుంబాలకు పునరావాసం కల్పించగల్గుతున్న అభిప్రాయాన్ని మంత్రి వ్యక్తపరచారు.

---:o:---

పిడుగురాళ్ళ సమితిలో ఏకగ్రీవ ఎన్నికలు

రెండు నామినేషన్ల తిరస్కృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 12 : ఇప్పుడు అభ్యర్థుల నామినేషను పత్రాలు పరిశీలనలో కొన్ని పేర్కొనడంతో గురువారం పిడుగురాళ్ళ సమితిలో ఆరు కౌన్సిలర్ స్థానాలకు ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నికలయినట్లు కనిపించింది.

శ్రీయుతులు ఎస్. అంజయ్యలింగం, ఎం. సత్యనారాయణ, ఎస్. కోటయ్య, ఎం. సాయిద్, కోటిరత్నం, శ్రీమతి ఎస్. సీతారాయమ్మ, శ్రీమతి ఎం. రామకోటమ్మ నామినేషన్లను స్క్రూటినీలో అధికారి దారు. వారు ఏకగ్రీవంగా ఎన్నికలయినట్లు 18న ప్రకటించినట్లు సమాచార శాఖవారు అంజయ్యలింగం, సత్యనారాయణలు మరణించి దేశం తెలుస్తున్నారు.

చేనేత వస్త్రాల ఎగుమతులపై ఆంక్షలు

—వాణిజ్య వర్గాల ఆందోళన

న్యూయార్క్, జూలై 12 : చేనేత వస్త్రాల ఎగుమతులపై భారత ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఇక్కడ ఆందోళన కలిగిస్తున్నవి. ఇక్కడ పెరుగుతున్న చేనేత వస్త్రాల మార్కెట్‌లో తగు వాటా పొందాలన్న భారత్ దీర్ఘకాలిక పథకానికి ఇది దెబ్బ కలిగించ వచ్చునని భావించబడుతున్నది.

భారతీయ ఎగుమతులలో సంబంధం కలిగిన భారత అధికారులు, ప్రముఖ దిగుమతిదారులు కూడా ఈ ఆంక్షలవల్ల ప్రస్తుత సంవత్సరం పథకం దెబ్బ తినడం మాత్రమే కాక, ఈ ఎగుమతుల పెరుగుదలకు విఘాతం కలుగవచ్చునని ఆందోళన చెందుతున్నారు.

భారత ప్రభుత్వం ఈ నిషేధం విందురు విధించిందో తెలోసు నని అయిన సమాచారం ఇక్కడకు రాలేదు. స్వచ్ఛంద సంస్థ వస్త్రాల ఎగుమతి కోటా పద్ధతిలోనా, ఖచ్చితంగా నిబంధనలు అమలు జరపాలన్న భారత్ వాంఛవల్ల ఇది జరిగినట్లు మాత్రం భావించబడుతున్నది.

ఇప్పుడు న్యూఢిల్లీలో ఈ సమస్యపై చర్చించబడుతున్నదని, వాషింగ్టన్‌లోని వాణిజ్య శాఖలో గల అమెరికన్ అధికారులతో చర్చించాలని ఇక్కడ భారతీయ అధికారులు భావిస్తున్నారని తెలుస్తున్నది.

భారత్, తమిళనాడు నుంచి వస్త్రాలకోటా పద్ధతిలో పంపే కోటా పరిమితి లేకుండా చేతితో పనిచేసే మగ్గాలు అమెరికాకు ఎగుమతి చేసుకోవచ్చు. కాని చేనేత వస్త్రాలైన చొక్కాలు కుర్తాలు వంటివాటి ఎగుమతులపైనే మాత్రం ఆంక్ష విధించారు. ఇటీవల బారత్ విదేశాలకు పంపే మార్కెట్ సంపాదించ గలిగింది.

---:o:---

బళ్ళారి రైల్వేయార్డు రాబ్బాలు

ఒకనిమ్మతి

బళ్ళారి, జూలై 12 : నిన్న ఇక్కడ రైల్వే యార్డులో పియ్యం వాసన గుడ్డలు కొట్టడానికి ప్రయత్నిస్తున్న ఒక సూటాన్ పైన్ రక్షణ పోలీసు దళానికి చెందిన ఒక కానిస్టేబుల్ కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడు.

గుంపును నిరోధించడానికి కానిస్టేబుల్ యత్నించగా, గుంపు అదుపుతప్పి ప్రవర్తించిందని అధికారులు అభిప్రాయపడ్డారు.

పిడుగురాళ్ళ సమితిలో ఏకగ్రీవ ఎన్నికలు

రెండు నామినేషన్ల తిరస్కృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 12 : ఇప్పుడు అభ్యర్థుల నామినేషను పత్రాలు పరిశీలనలో కొన్ని పేర్కొనడంతో గురువారం పిడుగురాళ్ళ సమితిలో ఆరు కౌన్సిలర్ స్థానాలకు ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నికలయినట్లు కనిపించింది.

శ్రీయుతులు ఎస్. అంజయ్యలింగం, ఎం. సత్యనారాయణ, ఎస్. కోటయ్య, ఎం. సాయిద్, కోటిరత్నం, శ్రీమతి ఎస్. సీతారాయమ్మ, శ్రీమతి ఎం. రామకోటమ్మ నామినేషన్లను స్క్రూటినీలో అధికారి దారు. వారు ఏకగ్రీవంగా ఎన్నికలయినట్లు 18న ప్రకటించినట్లు సమాచార శాఖవారు అంజయ్యలింగం, సత్యనారాయణలు మరణించి దేశం తెలుస్తున్నారు.

ఓటర్ల జాబితా సవరణ తర్వాతే కేరళలో ఎన్నికలు జరపాలి

ఎన్నికల కమీషనర్‌కు గోపాలన్ సూచన

త్రివేంద్రం, జూలై 12: ఓటర్ల జాబితాలను అందజేసిన నెల రోజుల తర్వాతనే మధ్యంతర ఎన్నికలు జరపాలని, అలా చేసినట్లయితే ఓటర్ల జాబితాలు సరిగా ఉన్నదీ లేనిదీ యీ పార్టీలు సరి చూచుకునే వ్యవధి ఉంటుందని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రధాన ఎన్నికల కమీషనర్‌కు చెప్పారు. ఈ ప్రకారం చేసినట్లయితే ఎప్పుడు ఎన్నికలు జరిపినా మార్క్సిస్టు పార్టీ సిద్ధంగానే ఉంటుందని కూడా హామీ యిచ్చారు.

క్రితం సంవత్సరాంతంలో ఓటర్ల జాబితా సవరించినప్పటికీ అందులో చాలా లోపాలు కన్పించాయని, ఒక్క ఆలెప్పీ జిల్లాలోనే 20 వేల మందిని ఓటర్లుగా చేర్చలేదని, ఇలాగే ఎర్నాకులం జిల్లాలో కూడా ఇట్లాంటి లోపాలన్నీ కన్పించాయనిగోపాలన్ వివరించారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలున్నట్లు ఎన్నికల కమీషన్ కూడా అన్నదని కనుక రాష్ట్రం మొత్తం మీద ఓటర్ల జాబితాను సవరించాల్సిన అవసరం ఉన్నదని గోపాలన్ స్పష్టం చేశారు. అయితే కమీషన్ చెప్పినట్లు ఇది 15 రోజులలోగా నిర్వహించడం సాధ్యం కాదని కూడా ఆయన అన్నారు.

---:o:---

కేరళలో మధ్యంతర ఎన్నికలు

సెప్టెంబర్ 2న జరపాలని ఐక్యసంఘటన అభిప్రాయం

త్రివేంద్రం, జూలై 12 : అధికారంలో ఉన్న ఐక్య సంఘటనలోని ఐదు పార్టీలు, సెప్టెంబర్ 2న కేరళలో మధ్యంతర ఎన్నికలు జరపాలని ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డాయి.

ఈ ఐదు పార్టీల తాలూకు సమన్వయ సంఘం మూడు రోజులు సమావేశం నిన్న ప్రారంభమైంది.

మధ్యంతర ఎన్నికల విషయంలో ఐదు పార్టీల ఈ ఏకాభిప్రాయాన్ని ఎన్నికల కమీషనర్ శ్రీ సేన్‌వర్మకు వివేదించాలని యీ సమావేశంలో నిర్ణయించారు. (ఐదు పార్టీలు సి. పి. ఐ., ముస్లింలీగ్, ఆర్. ఎస్. పి., ఐ. ఎస్. పి., కె. కె. పి).

సెప్టెంబర్‌లో ఎన్నికలు : గోపాలన్ ప్రాతికూల్యం

కేరళలో మధ్యంతర ఎన్నికలు క్రిస్మస్‌కు ముందు జరపాలని, డిసెంబర్ ఆఖరువారం వాటా నీలుగా ఉంటుందని మార్క్సిస్టుకమీ నిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న మద్రాసు విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో అన్నారు.

సెప్టెంబర్ ఎన్నికలలో జరపడం బాగుండదని, అప్పుడు వర్షాలు కురుస్తాయని ఆయన అన్నారు. మినిస్టర్ మంత్రులు గవర్నర్‌కు సహకారంగా ఉండగా ఎన్నికలు న్యాయంగా స్వేచ్ఛగా జరిగే అవకాశం ఉండదని వారు రాజీనామా అయినా ఇవ్వాలి లేదా వారిని బర్తరఫ్ అయినా చేయాలి అని గోపాలన్ పేచ్చరించారు.

---:o:---

చైనా జైలునుంచి అమెరికన్ బిషప్ విడుదల

హాంగ్‌కాంగ్, జూలై 12 : 10 సంవత్సరాలుగా చైనా జైలులోవుండి నిన్న అమెరికన్ బిషప్ జేమ్స్ ఎడ్వర్ట్‌వాల్ నిన్న అనుమతితో విశ్రాంతి తీసుకుంటూ, బయట ప్రపంచం పరిస్థితిని గురించి ప్రశ్నల వర్షం కురిపించారు.

ఆయన నిన్నటికి చైనా జైలునుంచి విడుదలయ్యారు. 1954 నుంచి జైలులో వున్న అమెరికన్ కైదీ శ్రీ హ్యారాల్డ్స్ రెడ్‌మాండ్ మరణించినట్లు అదే సమయంలో చైనా అధికారులు తెలియజేశారు.

గూడచారి కార్యకలాపాలు జరుపుతున్నారన్న ఆరోపణపై వారిద్దరినీ అరెస్టు చేయడం జరిగింది.

సంస్థా కాంగ్రెస్ ఏర్పాటు చేసే చర్చల్లో బి. కె. డి. పాల్గొనదు

లక్నో, జూలై 12 : పార్టీలమధ్య సాత్మక సంస్థా కాంగ్రెసు ఏర్పాటు చేయుటకు సమావేశంలో భారతీయ క్రాంతిదళ్ పాల్గొనబోదని పార్టీ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్ నేడు స్పష్టం చేశారు.

పార్టీల పాత్ర 0 నిన్నయినా క్రాంతిదళ్ ప్రతినిధులు బరిద్వార్ లో చర్చలు జరిపినట్లు నిన్న శ్రీ చరణ్ సింగ్ చేసిన ప్రకటనపై శ్రీ చరణ్‌సింగ్ వ్యాఖ్యానిస్తూ, పత్రికల వార్త నిజమైతే శ్రీ నిజలింగప్పతో చర్చలు జరిపిన వారు దళ్ ప్రతినిధులు కారని స్పష్టం చేశారు.

ప్రధాని నాయకత్వంలో గల కాంగ్రెసు పార్టీతో విలీనాన్ని గురించి సవివరంగా పరిశీలించాలని క్రాంతిదళ్ జాతీయ కార్యవర్గం లేదా అధికారం యిచ్చినట్లు శ్రీ చరణ్ సింగ్ అన్నారు.

శ్రీ నిజలింగప్పతో చర్చలు జరిపిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోబోమని ఒక విలేకరి అడుగగా, తమ సహచరుల లోపాలని శీఘ్రమైనవిగా పరిగణిస్తున్నట్లు శ్రీ చరణ్‌సింగ్ పేర్కొన్నారు.

ఇది ఇలా వుండగా, యు. పి. దళ్ ప్రముఖ నాయకులు శ్రీ జయరామ్‌వర్మ, శ్రీ పృథ్వీనాథ్‌సేట్‌లు నేడు రాష్ట్ర కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ త్రిపాఠీతో ముప్పయి నిముషాలకు పైగా చర్చలు జరిపారు. రెండు పార్టీల విలీనంపై మీరు చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది.

కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గం సమావేశం

బందరు, జూలై 12: కృష్ణాజిల్లా కొత్త కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఇక్కడి జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో 20 మధ్యాహ్నం ఒంటి గంటకు జరుగుతుంది.

MOTOR ENGINEERING DIPLOMA COURSE

ది... ఏ విరించిన కోర్సులలో చేరుటకు దరఖాస్తులు కోరడమైనది

1. Automobile Engineering Diploma Course (D. A. E.)
2. Auto Engineering Diploma Course A. M. I. M. I. (London)

విద్యార్హతలు: 11వ స్టాండర్డ్/ఎస్ఎస్ఎల్‌సి ఉత్తీర్ణత (తప్పనిసరిగా పాస్ చేయవచ్చును) పియుసి అభ్యర్థులకుకూడా అనుకూలమైనది. వర్క్‌షాపు ఎక్విపుమెంట్ హాస్టల్ గలవు. ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారమునకై రు. 1/- ఎం.ఒ. చేయండి.

Principal, Madras College of Engineering, 8, Ormes Road, Kilpauk, Madras-10.
C. G. Bindumadhava Rao
B.Sc. B.E. A.M.I.E.(India) Principal

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ : : ప్రాజెక్టు వింగ్

టెండరు నోటీసు నం. 5/SE(T)/ 1970–71

ఈ క్రింద తెలిపిన పనులకు రజిస్టర్డు కంట్రాక్టర్లనుండి, యీ క్రింది సంతకముదారునిచే తేది 14–8–1970 సా. 3 గంటల వరకు సీల్డు టెండర్లు ఆందుకొనబడి, అదే దినము సా. 4–00 గంటలకు సదరు టెండర్లు తెరువబడును.

క్రమ నెంబరు	పని పేరు	పని సుమారు విలువ	కంట్రాక్టు ఫారము	దరావత్తు మొత్తము	టెండరు పెడ్యూల్ ఖరీదు	పనిపూర్తి కాలపు వ్యవధి
1	2	3	4	5	6	7
1.	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ కి.మీ. 152.88 నుండి 154.49 కి.మీ. వరకు (మై. 95/0 నుండి 96/0వరకు) మట్టి త్రవ్వకపు పనులు	7.63 లక్షలు	ఎల్.ఎస్	19,100	రు. పై. 50.00+ 1–50 ఎస్.టి.	18 నెలలు
2	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ కి.మీ. 154.49 నుండి 156.10 వరకు (మై. 96/0 నుండి 97/0 వరకు) మట్టి త్రవ్వకపు పనులు.	5.73 లక్షలు	ఎల్.ఎస్	14,400	50.00+ 1.50 ఎస్.టి.	12 నెలలు
3	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ కి.మీ. 156.10 నుండి 157.71కి.మీ. వరకు(మై.లు 97/0నుండి 98/0 వరకు మట్టి త్రవ్వకపు పనులు.	5.16 లక్షలు	ఎల్.ఎస్	12,900	50-00+ 1-50 ఎస్.టి.	12 నెలలు
4.	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ కి.మీ. 157.71 నుండి 159.32కి .మీ. వరకు (మై. 98/0 నుండి 99/0 వరకు) మట్టి త్రవ్వకపు పనులు.	5.47 లక్షలు	ఎల్.ఎస్	13,700	50.00+ 1–50 ఎస్.టి.	12 నెలలు
5.	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ మీద కి. మీ. 153.91 వద్ద (మై. 95/5+60 వద్ద) డబుల్ లేన్ వంతెన కట్టుట.	1.60 లక్షలు	ఎల్.ఎస్	4,000	30.00+ 0.90 ఎస్.టి.	12 నెలలు
6.	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ మీద కి. మీ. 156.12 వద్ద (మై. 97/0+50 వద్ద) సొరంగము కట్టుట.	8.37 లక్షలు	ఎల్.ఎస్	21,000	30.00+ 0.90 ఎస్.టి.	18 నెలలు

(1) టెండరు డాకుమెంట్లు ఖరీదును పే & అకౌంట్సు ఆఫీసరు, ఎస్.ఎస్. ప్రాజెక్టు, తేకులపల్లి, అమ్మంవారికి చెల్లించి బదులుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో దేనిమీద మైనా లేక స్టేట్ బ్యాంక్ ఆ

తూర్పుగోదావరిలో హిస్పా తెగులు

నివారణ చర్యలు : వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వివరణ

కాకినాడ, జులై 12: తూర్పు గోదావరి జిల్లాలోని గడిమొగ, గొల్లపాలెం, పడకుదురు గ్రామాలలోని వరి పొలాలకు పిస్సా తెగులు తీవ్రంగా సోకినట్లు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు తెలియజేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని కొన్ని గ్రామాలలో కూడా యీ తెగులు గోచరించింది.

సెంట్రల్ డెల్టాలోను, తూర్పు డెల్టాలోను కొద్ది గ్రామాలలో మినహా యీ తెగులు అంతగా గోచరించలేదు. 2038 ఎకరాల వరి పొలాలకు పిస్సా తెగులు సోకింది. 2736 ఎకరాలకు తెగులువంటి లక్షణాలు గోచరించినట్లు తీసుకున్నారు. వాటి లో 298 ఎకరాలకు తెగులు తగిలింది. దానికి మరి 1865 ఎకరాలకు కూడా పిస్సా తెగులు నివారణ చర్యలు తీసుకున్నారు.

ఈ తెగులు వ్యాపించకుండా నివారించడానికి అన్ని చర్యలు తీసుకొన్నారని ఆయన చెప్పారు. తెగులు అదుపులో వుంది. పంట రక్షణ సిబ్బంది పనిచేయడానికి అవసరమైనంత గా వ్యవహరిస్తున్నారని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు, సిబ్బందికి, వి. ఎస్. డబ్బులకు గట్టి శిక్షణ యివ్వడం జరిగిందన్నారు. పిస్సా తెగులును అరికట్టే చర్యలు గూర్చి విరివిగా ప్రచారం చేయడం జరిగిందన్నారు.

తూర్పుగోదావరి సంక్షేమ నిధి

వివిధ సంస్థలకు రు 80 వేలు మంజూరు

కాకినాడ, జులై 12: ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి తూర్పుగోదావరి జిల్లాశాఖ సమావేశం యిక్కడ జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య అధ్యక్షత వహించారు. వివిధ సంస్థలకు, వీటివారికి అరు లంబువారికి రు. 80 వేలు మంజూరు చేశారు.

రాజమండ్రిలో సమర్థవర్గతి మహిళల ప్రయోజనం కోసం రాజ్యలక్ష్మి టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభి చడానికి అయిదువేల రూపాయలు. రాజ్యలక్ష్మి మహిళాశాల భవనాల నిర్మాణానికి అయిదు వేలూపాయలు మంజూరు చేశారు.

సంఘ సంస్కరణలు— యువజనోద్యమ సంబంధించి మూడు ఉత్తమ గ్రంథాలకు బహుమతులు యివ్వడానికి రు వేలు మంజూరు చేశారు.

బి. ఆర్. సి. ఎస్. (తూర్పు గోదావరి జిల్లా శాఖ)కు రు. 7 వేలు మంజూరు చేశారు. వివిధ సంస్థల అభివృద్ధికోసం యీ మంజూరు చేశారు.

కాకినాడ అబలా శాంతి భవన్‌కు అరు గదులు గల బ్లాకు నిర్మాణానికి రు. 2500 మంజూరు చేశారు. పిఠాపురం కుట్టు కేంద్రం వారికి వేయిరూపాయలు యివ్వాలని అనాథశరణాల నిర్వహణకు రాజమండ్రి గౌతమీ జీవకారుణ్యసంఘం వారికి అయిదు వేలరూపాయలు మంజూరు చేశారు.

అరు లయిన ప్రభుత్వోద్యోగులకు బహుమతులు యివ్వడానికి వేయి రూపాయల అవార్డు విధిగా ఉంచారు.

అరు లయిన 14 మంది పత్రికలకు కూడా సహాయం చేయడం జరిగింది.

——:o:——

కాకినాడ మండల భారతీయ జన సంఘం

కాకినాడ, జులై 12: కాకినాడ మండల భారతీయ జన సంఘం యీ దిగువ కార్యవర్గం ఎన్నికయింది: శ్రీ వడ్లమాని వెంకటరత్నం అధ్యక్షులు, మంత్రిప్రగడ గిడుతూరియర్రయ్య ఉపాధ్యక్షులు, శ్రీ శ్రీకృష్ణ గోపాల్‌లువాని కార్యదర్శి, శ్రీ వి. నాగేశ్వరరావు, శ్రీ పీతాంబరం సూర్యనారాయణ సంయుక్త కార్యదర్శులు, శ్రీ ప్రేమ్‌చంద్ జావన్‌చందిని కోశాధికారి.

స్వార్థాన్ని విడనాడండి

రొటేరియన్లకు శ్రీ గోపాలరావు విజ్ఞప్తి

బందరు, జులై 12: రోటరీక్లబ్ సభ్యులు స్వార్థాన్ని విడనాడి, తమ వృత్తి ద్వారా సంఘానికి సేవ చేయాలని ఆంధ్ర బ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. గోపాలరావు యిక్కడ రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు. స్థానికంగా గల పర్చులు, పోస్టుమాన్‌లు, డ్రైవర్లలో ఉత్తములను ఎన్నుకొని వారికి అవార్డులు యివ్వవలసిందిగా సూచించారు. యువకులకు సంబంధించిన కార్యక్రమాలను చేబూనవలసిందిగ్గకోరారు.

తమ తమ ప్రాంతాలలో సాంఘిక—ఆర్థిక పరిశీలన జరపాలని రోటరియన్లను కోరారు.

కొత్త కార్యవర్గం పదవీ బాధ్యతల స్వీకరణోత్సవంలో శ్రీ గోపాలరావు ముఖ్య అతిథిగా వ్యవహరించారు.

1969—70 క్లబ్ కార్యక్రమాల నివేదిక కార్యదర్శి శ్రీ ఎ. రాజేరావు వివరించారు.

శ్రీ టి. ఉమామహేశ్వరరావు, శ్రీ టి. వెంకట్రావు, శ్రీ ఎస్. శ్రీధరలు ప్రసంగించారు. ప్రధాన అతిథి శ్రీ గోపాలరావును శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి వరియం చేశారు.

శ్రీ డి. వాసుదేవరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

——:o:——

కృష్ణాజిల్లాలో వృత్తి దారులకు ప్రోత్సాహం

బందరు, జులై 12: గ్రామీణ వర్క్‌షాపులు, ఆదర్శగ్రామాల కార్యక్రమాలను కృష్ణా జిల్లాలో వర్తమాన సంవత్సరంలో అమలు పరచడానికి చేబూనాయి. పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు లఘు పరిశ్రమల పై సమర్పించిన నివేదిక యీ అంశాన్ని వ్యక్తపరుస్తున్నది. కృష్ణాజిల్లా పరిషత్ సమావేశంలో దానిని సమీక్షించారు. సమావేశానికి శ్రీ పి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

వృత్తిదారులను ప్రోత్సహించడానికి యీ పథకాలు ఉద్దేశింపబడినాయి.

గ్రామీణ వర్క్‌షాపుల విషయంలో విద్యుత్ కమ్యూనికేషన్లు ఉన్నాయా అన్న విషయం వృత్తిదారులు తగినంత మంది ఉన్నారా అన్న విషయం, కొద్దిపాటి పెట్టుబడి పెట్టగలిగినవారు ఉన్నారా అన్నఅంశం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

ఆదర్శ గ్రామాల కార్యక్రమం విషయంలో ఒకటి రెండు వ్యక్తులకు సంబంధించిన వారు ఎక్కువగా ఉండాలి. (వృత్తిదారులు పరపతి సౌకర్యం సమకూరుస్తారు. ముడిపదార్థాల సమకూర్పు ఏర్పాటు ఉంటుంది. మార్కెటింగ్ సౌకర్యాల విషయం కూడా చూస్తారు.

కినాడలో భారీ వర్షాలు

కాకినాడ, జులై 12: ఇటీవల యిక్కడ భారీవర్షాలు కురిసాయి. గాలికూడా తీవ్రంగ వీచింది.

శ్రీ గోరా అంతర్జాతీయ నైతికవాదుల మహాసభలో పాల్గొనడానికి జూన్ 21 వ అమెరికా వెళ్లారు. ఆ సందర్భంగా ఫిలడెల్ఫియాలో శ్రీ చెరుకువర్ణి సత్యనారాయణ అధ్యక్షతను జరిగిన వీడ్కోలు సభలో జిల్‌డామర్సు (ఇంగ్లండు) ప్రసంగిస్తున్న దృశ్యం

పంచాయతీలు : కొత్త అధ్యక్షులు

పార్వతీపురం

పార్వతీపురం, జులై 12: శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం సమితిలోని గ్రామాలకు ఎన్నికయిన సర్పంచ్‌ల జాబితా యీ దిగువ ప్రచురిస్తున్నాము.

ఆడ్డపుశీల - దేశిల సన్యాసిరావు, అర్తం— గాజుల వారాయణ, జోడుదండలపాడు— గోర్లపల్లి నాయుడు, బందిలుప్పి— యిల్లా శ్రీ భూషణరావు, బలగుడబ— ఎమ్మెల్ల కృష్ణమూర్తి నాయుడు, చినజొందపల్లి— జోస్యరామమూర్తినాయుడు , చిలగుడబ — ముదిలివారాయణస్వామి,చినకెర్లాల— నందిగం సూర్యనారాయణ, చోళ్లపడం— కేతిరెడ్డి లక్ష్మయ్య, డోకిశీల— సీదబసస్వామినాయుడు దాలాయిపలస— గురిపల్లి, శివిటినాయుడు దేవుకోన— శ్రీ శాపవిరింజీపిరోగ, దుగ్గి— ఎంకటసూర్యనారాయణ, గంగాపురం— వీకటి పరశురామనాయుడు, గోపిలపురం— డోల్ల కూర్మినాయుడు, గోచెక్క— పామిడి కాశినాయుడు, గొట్టిపలప— జోస్యనారాయణస్వామి, గరుగుబిల్లి— సల్లరావినాయుడు, గరజడ— యెడ్ల కూర్మం,గంగరేగులపల— రెడ్డివిస్సం నాయుడు, జమదల— రెడ్డి తవిటి నాయుడు, జమ్మిడపలప— జగన అప్పలస్వామి, కృష్ణాపల్లి— ఎర్రకృష్ణమూర్తి కొండపేరం — అల్ల కన్నం నాయుడు కొత్తూరు— పెద్దింటి అప్పలస్వామినాయుడు కొత్తపల్లి: గొట్టపు చెంచునాయుడు, కొమరాడ— గండి సంగం నాయుడు, కొటిపం— బోడిడి రామకృష్ణనాయుడు, కుమ్మరిగుంట— ఉపపల బోడయ్య కంబలపల— గొర్లె సూర్యనారాయణ, లక్ష్మీనారాయణపురం — తెల్లి పెదసత్యం, మార్కాండపుట్టి— బంబిలి సూరపునాయుడు, ముంగ— బొబ్బిలి గౌరనాయుడు, పెరుపెంట— ఉరిటి కూర్మినాయుడు, పనిమండ— తేనెల సత్యంనాయుడు, ఎం. ఆర్. నగరం— బుగతా సీతారామస్వామి, నర్సిపురం — ముదట్ల తెలరకుల నాయుడు , పరశురాంపురం— అధికారి వెంకటనాయుడు, పెదపరికి— డోల్ల వీలంనాయుడు, పుతూర— ఎదట్ల పరశురాము, పులిగుమ్మి— తొండ బండ వెంకట్రామినాయుడు, పెదబొంద పల్లి— పుచ్చల హారాయణ, పెదగుడబ— బవుతాఅన్నంనాయుడు,పెద్దూరు—పంగ్రపు సూర్యనారాయణ, రావుపల్లి— బోపవెంకటేశ్వర్లు, శివిని— అధికారి సత్యనారాయుడు సుమిగామ— గోర్లసబ్బన్నాయుడు, సుంకి— కొట్టాన రామినాయుడు, శివ్వం— — పల్ల రామమూర్తి నాయుడు, సంగం పలప— గంటా జగన్నాథస్వామినాయుడు, తాళ్ళబురిడి— బేతా రామమూర్తి నాయుడు, ఉల్లిభద్ర— పంగదన శివున్నాయుడు, ఉద్దవోట— వేదిలపల్లి దాలినాయుడు, ఉలిపిరి— కేంద్రుక సంగయ్య, విక్రంపురం— కలిగ ఉమామహేశ్వరరావు, వెంకటపేట— అవాచిన రామమూర్తినాయుడు, వెల్లిగుడబ— గడపు అప్పలస్వామి నాయుడు, బంగట వెంకటాపురం— బొద్దాపివవరిశినాయుడు, కళ్ళికోట — దాటి కన్నంనాయుడు.

లూప్ సమితి

కొత్తగూడెం, జులై 12: ఖమ్మం జిల్లా కల్లూరు పంచాయితీ సమితియందలి గ్రామ పంచాయతీలకు ఈ క్రింది వారు కొత్త సర్పంచ్‌లుగా ఎన్నికయారు:

కల్లూరు : తక్కెడేపి దానయ్య., మాతవకల్ : వాల్జల లాలయ్య, బిల్లిపాడ్ : యస్. గోపిలరావు, ముచ్చవరం : తుడెద్ది సిద్ధారావు, కెర్రిపాడ్ : పిన్నమరాజు సత్యనారాయణరాజు చంద్రపట్ల కటవపేని పత్తయ్య, పుల్లాపురం : కటిక లక్ష్మయ్య, సిద్ధారం బ్రహ్మనాగిరెడ్డి, బాకర్లపల్లి: తుంబురు శేషగిరిరావు.

పేజర్ల : సల్లందిగల్ వెంకటేశ్వర్లు, లంకపల్లి : చిలుకూరి క్రిష్ణయ్య, క్రిష్టారం: ఉడుమపేని సత్యం, పుల్లెవాడ : మల్లెలరాములు అన్నారుగూడెం : దొడ్డా నారాయణ, కుప్పెనకుంట్ల : లొల్లా రామయ్య, గదేశునిపాడు అర్జునపల్లి ఆనందయ్య, రాయినగూడెం : దొత్తులిక్షం, అనర్లపాడు : న్యాకంటి రామారావు.

అంజనాపురం : మోతుకూరి మురళీధరరావు, కుంచుర్తి : నెల్లూరి రాములు,కల్లూరుగూడెం : దోసపాటి కృష్ణమూర్తి, లేకుల పల్లి : చింతలూరి వెంకటేశ్వర్లు, బిట్టపల్లి: పసుమా అంకయ్య, గోకవరం : అత్తులూరి చిలకారెడ్డి, మండలపాడు : కొండపల్లి జగన్నాథరావు, పినపాక : వేగండ్ల మధుసూధనరావు.

తిరుకొలుకొండి : ఆకులోట నాగేశ్వరరావు, తల్లూరు : నాయుడు వెంకయ్య, పెద్దచోడు: కె. లక్ష్మీనర్సింహశాస్త్రి, చేరూరు : రాయల సత్యం, కందుకూరు : బండి రంగారెడ్డి, ఎర్రగుంట : కొప్పుల నాగేశ్వరరావు, బద్దనపూడి : యం. పెంటయ్య, చింతగూడెం: కందిమల్ల వెంకట నర్సింహ రామకృష్ణారావు, తుంబూరు : చీకటి సీతారామయ్య, పేరువంచ : కొండపల్లి బోగారావు, పెద్ద కొరుకొండి : మాదిరాజు జగన్నాథరావు, ముద్దుమారు : పసుమర్తి వెంకటేశ్వర్లు, కలకొడిమదిరిసాల అప్పయ్య, చిన్నూరు : తాళ్ళూరు సీతారాములు, ఎర్రబోయినపల్లి : మాటూరి భద్రయ్య.

తోల్లాగారం : ఎన్నికలు నిర్వహించలేదు, కారలగూడెం : మాదల కోటయ్య, కుర్మపల్లి: నీలం చిన్నబసిరెడ్డి, కొర్లగూడెం :జైరెడ్డి పుల్లయ్య.

అత్కూరు

అత్కూరు సమితిలోని సర్పంచ్‌ల పేర్లు:—

అబ్దుల్లాపురం : ఎన్. అంకరెడ్డి, అత్కూరు : ఎం. హుసేన్ సాహెబ్, భీమముక్కుల : వి. నాగయ్య, బోయదేవుల : జి. రామకృష్ణారెడ్డి, బి. అనంతపురం : జి. వి. సుబ్బయ్య, చెరిమిల్లి : యి. జిస్వామిరెడ్డి, దుద్యాల : జి. నాగలక్ష్మీరెడ్డి, ఏదురుపాడు : వి. సుబ్బరాయుడు, గణపురం : పి. వి. రామిరెడ్డి, గోకవరం : కె. పుల్లారెడ్డి గుంతకందనాల : టి. స్వామన్న, గువ్వలకుంట్ల పి. నాగిరెడ్డి, ఇందిలేశ్వరం : ఆర్. నారాయణరెడ్డి, ఇస్కిలి : టి. నాగిరెడ్డి, జాటూరు : వి. నాగభూషణరావు, కరివేన : జి. సి. గురప్ప, కొక్కరంచ : ఎ. నాగిరెడ్డి, కొత్తపల్లి: జి. కె. శివ్లా, క్రిష్ణాపురం : బి. నాగిరెడ్డి, కురుకుంద : డి. శీలారెడ్డి, మద్దూరు : జి. వెంకటరెడ్డి, పిట్టకందనాల: జి. శ్రీరాములు, మోతుకూరు : పి. రామిరెడ్డి, నల్లకాలువ : ఎ. జిలారమిరెడ్డి, నందికుంట : పి. చెంచిరెడ్డి, రేగడగూడూరు : డి. రంగస్వామిరెడ్డి, శివూరు : కృష్ణమూర్తి, శ్రీరాపతి రావుపేట : ఎస్. బసిరెడ్డి, తుమ్మలూరు : ఎం. రామవరెడ్డి, వి. రామాపురం : సి. పి. చెన్నారెడ్డి, కోనాల: కె. చిన్నవాగిరెడ్డి, వేల్పనూరు : కె. రామస్వామిరెడ్డి, వెలుగోడు : జి. రామిరెడ్డి, వేంపెంట : రంగారెడ్డి, పిన్నాపురం, పాములపాడు గ్రామాల ఎన్నికలు జరుగలేదు.

బూర్గంపాడు

కొత్తగూడెం, జులై 12: ఖమ్మంజిల్లా బూర్గంపాడు పంచాయితీసమితి యందలి మొత్తం 30 గ్రామ పంచాయితీలకు ఈ క్రింది వారు సర్పంచ్‌లుగా ఎన్నిక అయినారు.

అశ్వాపురం: శ్రీ దొడ్డా వర్సయ్య, బూర్గంపాడు: శ్రీ జక్కం వీరవెంకయ్య, రుద్రంకోట: శ్రీ పాయం పుల్లుడు, కుక్కునూరు: శ్రీ కె. తిరుపతిరాజు, వింజారం: శ్రీ రావి రత్నయ్య, దామరచర్ల: శ్రీపకిరి కంటి బాబూరావు, పోరండపల్లి— శ్రీ కె. నాగయ్య, నెల్లిపాక: శ్రీ ఆదా సైదయ్య యానం బైలు: శ్రీ బి. వరసింహారావు, అమరవరం: శ్రీ గల్లమూడి అప్పయ్య, మాధవరం: శ్రీ సాయం వెంకటరత్నం, గణపవరం: శ్రీ జి. సాహెబ్, శ్రీధర పల్లెరు: శ్రీ జి. రామిరెడ్డి, పాండురంగాపురం శ్రీ అమంచుల వెంకటేశ్వర్లు, జానంపేట శ్రీ పోలిశెట్టి బొర్రయ్య, కొయిదా శ్రీ వి. షాదయ్య కటుకూరు శ్రీ సర్వరాజు, దుగ్గిపేల్లి శ్రీ డి. వి. యల్. వరసింహారావు, కరకగూడెం: శ్రీ పట్టం కొమరయ్య, సమితిభద్రపల్లి: శ్రీ పల్లిబోయిన వెంకటవర్సయ్య, ఆనంతారం: శ్రీ దేగడు నత్యనారాయణ, సింగారం: శ్రీ కొమరం మిత్యాలు, రామాపురం: శ్రీ భూట్ల వెంకటసూర్యగోపరాజు, దేపకగొమ్ము: శ్రీ పువ్వాడ సుబ్బారావు. అమ్మగారిపల్లి: శ్రీ పామరి అర్జయ్య, నాగినిపోలు: శ్రీ బి. సీతారామరెడ్డి, భద్రచలం: శ్రీ కె. తిరుపతిరెడ్డి, తొండిపాక: శ్రీ తాండ్ర భుజంగరావు,గొండిగూడెం: శ్రీ పాయం రామయ్య, ఖరవంది శ్రీ యర్ర యెర్రయ్య.

కాకినాడ, జులై 12: శంఖవరం పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పర్వతం వెంకట నరసింహారావుకు పీఠాపురం సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో గాయాలు తగిలాయి. తెల్లవారు ఝామున కారు చెట్టుకు డీ కొన్నది. ముందు సీటులో కూర్చున్న ఒకరు మరణించారు. శ్రీ నరసింహారావుకు, డ్రైవర్‌కు గాయాలు తగిలాయి. వారిని జనరల్ ఆసుపత్రిలో చేర్చాలి. వారు కోలుకొంటున్నారు.

రాజకీయాలకు అతీతంగా విద్యారంగంలో ప్రత్యేకసంస్థ

ఉపాధ్యాయ సదస్సు సూచన

(స్వకీయ విలేఖరి)

బందరు, జులై 12 : రాజకీయ నాయకుల ప్రభావము, లోక్యం లేకుండుటకు విద్యాసంస్థ లన్నింటికీ కలిపి ఒక ప్రత్యేక ప్రతిపత్తిగల సంస్థను నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ యీమధ్య ఇక్కడ జరిగిన ఉపాధ్యాయ సదస్సు తీర్మానించింది.

పిటీ టీచర్సు అసోసియేషను ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు ఉదయం శ్రీ ఎం. వి. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. ఎం. ఎల్. సి. శ్రీ మన్నవ గిడుగరావు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ సిహెచ్. శేషగిరిరావు స్వాగతం పలికారు.

కార్యదర్శి శ్రీ దేవరకొండ సుబ్రహ్మణ్యశర్మ సమీక్షా నివేదిక సమర్పించారు.

'విద్యావిధానం — ఉపాధ్యాయ సమస్యలు' గురించి నిర్వాటు అయిన ఈ సదస్సులో పురప్రముఖులు, ఉపాధ్యాయ ప్రతినిధులు, రాజకీయవేత్తలు సుమారు 20 మంది చర్చలో పాల్గొన్నారు.

సర్వశ్రీ ఇంగువ రామారావు, సెకండరీ విద్యోపన్యాసకులు ఆర్. ఎస్. కె. మూర్తి, అద్దేపల్లి లక్ష్మణస్వామి, పుణ్యమూర్తుల శరభరాజ, (హయ్యర్ సెకండరీ స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు), ప్రిన్సిపాల్కుంగ సీనియర్ లెక్చరర్లు ఎం. వి. సూర్యనారాయణ, కె. మధుసూదనరావులు, రాజకీయవేత్తలు కుప్పా వెంకటరామశాస్త్రి, నాయుడు నాగేశ్వరరావు, పురప్రముఖులు డా. దాలిపర్తి సుబ్బారావు, రోటరీ అధ్యక్షులు డా. ఎల్. పి. ఎస్. పాండురంగారావు, లయన్సు తరపున డా. జె. రామకృష్ణమూర్తి, భాగవతుల రామారావు (బార్ అసోసియేషన్), అధికారవర్గం నుండి గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ శ్రీనివాస అయ్యంగారు చర్చల్లో పాల్గొన్నారు.

మధ్యాహ్నం సభకు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అధ్యక్షత వహిస్తూ ఇలా అన్నారు :

నేటి సమాజంలో చెడ్డకు రుజువు అవసరంలేదు. మంచికి రుజువు కావాలి. పత్రికలు కూడా చెడుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. లంచగొండితనం హిమాలయాల నుండి క్రిందికి దిగుతున్నది. పై స్థాయిలో జరుగుతున్న అవినీతిని అందరూ చూస్తూనే వున్నారు. అయితే ప్రజలు సమయంకొరకు ఎదురు చూస్తున్నారు. సమాజంలో విస్ఫోటనం జరిగితే ఉపాధ్యాయులలోనూ అగుపిస్తున్నది. అయితే అవినీతి అనేది మీ మా ఉపాధ్యాయ వర్గంలో బహు తక్కువ అని చెప్పగలను. ఉపాధ్యాయుల వేతనాలు స్థాయి పెరగనిమాట యదార్థమే. నేటి సమాజం చేతిలో అనేక ఆయుధాలు ఉన్నాయి. అందులో సంఘాల శక్తి ఒకటి. సంఘటిత సంఘశక్తిద్వారా సాధించవలసి దంటూ లేదు.

సభను ప్రారంభిస్తూ శ్రీ మన్నవ గిడిధరరావు యిలా అన్నారు :

"తక్కువ కాలంలో హెచ్చు లాభాలు పొందాలనే తపన, విజ్ఞానార్జనకన్నా, పరీక్షలలో ప్యాసు, ఉన్నత తరగతిలో ఉత్తీర్ణత తపన హెచ్చింది. నైతిక చింతన లోపించి, లౌకిక స్థాయి పెంపుదలకు కృషి ఎక్కువ కేంద్రీకరింపబడింది.

ఈ అన్ని కారణాలు విద్యార్థిలోకంలో అసంతృప్తిని పెంచి అనేక పరిణామాలకు దారి తీస్తున్నాయి.

మిషనరీ పాటశాలల్లో నైతిక ప్రవర్తన, ప్రేమపరమైన పరస్పర సహకారద్వారా సాగుతున్న విద్యావిధానంలో కొంత ఆశ కనపిస్తున్నది. ఈ అలజడులకు — విరుగుడు అవ సమాజము ఆలోచించాలి. మనకేమున్న ఉపేక్ష వహించాల్సిన సమస్య, సమయము కాదిది.

శ్రీ మల్లాప్రగడ శ్రీరంగారావు వందన సమర్పణ చేశారు.

ఈ క్రింది తీర్మానాలను వీరు ఆమోదించారు.

ప్రతి పాటశాలలోను నైతిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. మేనేజిమెంట్లలోని ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీనే జీతాలు ఇచ్చేలాగు ప్రభుత్వం చర్యతీసుకోవాలి. ప్రాథమిక అప్పరు ప్రైమరీ, ఉన్నత పాటశాలల్లో ఉపాధ్యాయ — విద్యార్థుల నిష్పత్తి 1 : 20, 1 : 30, 1 : 40గా వుండేలాగు చూడాలని, యిలా చేసినట్లయితే ఉపాధ్యాయులకు రిక్రూటింపెంటు, రిటర్నులు నివారించవచ్చునని, అంతేగాక క్రమశిక్షణ (విద్యార్థులలో) ప్రతిభ పెరిగే అవకాశాలున్నాయని ప్రభుత్వం గుర్తించి అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఎలాంటి రాయితీలు లేకుండా విధిగా అన్నిరకాల మేనేజిమెంట్లు అమలు జరిపేలాగు ప్రభుత్వం చూడాలని కోరారు.

కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం

బందరు, జులై 12: కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం యీ దిగువ కార్యవర్గం ఎన్నికయింది: శ్రీ ఎం. వి. సూర్యనారాయణ అధ్యక్షులు, శ్రీ కె. వి. సుబ్బారావు ఉపాధ్యక్షులు, శ్రీ ఎ. వి. రమణ కార్యదర్శి, శ్రీ ఎ. వి. సత్యనారాయణ సహాయ కార్యదర్శి, శ్రీ ఎ. వి. సుబ్బారావు కోశాధికారి.

కర్నూలు రోటరీక్లబ్

హైదరాబాద్, జులై 12: కర్నూలు రోటరీక్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ బి. వేణుగోపాల్ ఎన్నికయినారు. కార్యదర్శిగా శ్రీ సముద్రాల లక్ష్మీనారాయణ ఎన్నికయినారు.

క్రమశిక్షణ దేశభక్తి అలవర్చుకోవాలి

మంత్రి శ్రీ రామలింగరాజు వివరణ

కాకినాడ, జులై 12: ప్రతివారు క్రమశిక్షణ, దేశభక్తి, ధర్మానురక్తి కలిగి ఉండాలని, దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు యిక్కడ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక ధర్మ ప్రచారం గావించడంలో విశ్వహిందూ పరిషత్‌తో ధర్మాదాయశాఖ సహకరించగలదని శ్రీ రామలింగరాజు అన్నారు.

తూర్పు గోదావరిజిల్లా విశ్వహిందూ పరిషత్ మహాసభలో ఆయన ప్రసంగించారు.

శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షత వహించారు. ఆర్వీస సంఘ అధ్యక్షులు శ్రీ బి. ఆర్. చలపతిరావు స్వాగతంచెప్పారు ఏ అవతార పురుషుడు మానవ ధర్మాన్ని స్థాపించలేదని, మన ధర్మాన్ని సంరక్షించుకోవాలని శ్రీ కారుణ్యానంద పేర్కొన్నారు.

హిందూత్వం ఒక వ్యక్తి రూపాందించినది కాదని, శాశ్వత సత్య సూత్రాల పై వికసించినదని స్వామి నాగేశానంద అన్నారు.

శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ కూడా ప్రసంగించారు. పరిషత్ సహాయ కార్యదర్శి శ్రీ పిల్లా రామారావు, జిల్లా కార్యదర్శి శ్రీ సత్యవోలు వరప్రసాదమూర్తి, సభాధ్యక్షత వహించిన శ్రీ జటావల్లభుల పురుషోత్తంలు ప్రసంగించారు.

శ్రీబదరీ నారాయణ లునాని వందన సమర్పణ చేశారు.

తూర్పు గోదావరిజిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యవర్గం: : శ్రీ ముత్యాల సుబ్బారాయుడు అధ్యక్షులు. డాక్టర్. కాదులూరి వెంకట్రావు ఉపాధ్యక్షులు. శ్రీ సత్యవోలు వరప్రసాదమూర్తి కార్యదర్శి. శ్రీ కందుకూరి చినరామచంద్రమూర్తి సహాయకార్యదర్శి. శ్రీ గెంటేవూడి రామారావు కోశాధికారి.

శ్రీయుతులు వారణాశి వింతామణి, పోతుకూచి నారాయణమూర్తి, డా. మల్లాది గోపాలకృష్ణశర్మ, మాదెల్ల లక్ష్మీనరసింహం. ఎం. వి. కృష్ణారావు. కొత్తపల్లి సుబ్రహ్మణ్యశర్మ సభ్యులు.

శ్రీయుతులు డా. శ్రీ కృష్ణమాచారి, కర్రపాటి కాళేశ్వరరావు, ఊట వెంకటరమణ పక్కాంక నరసింహమూర్తిలు ప్రత్యేకాహ్వానితులు.

——:o:——

కినాడలో రోటరీ అధ్యక్షులు

కాకినాడ, జులై 12: ఇటీవల యిక్కడ రోటరీక్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ బి. వేణుగోపాల్ ఎన్నికయినారు. కార్యదర్శిగా శ్రీ సముద్రాల లక్ష్మీనారాయణ ఎన్నికయినారు.

ఎశ. గ్రామ వారోత్సవం

కాకినాడ, జులై 12: పశుగ్రామ వారోత్సవాలకు జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య ప్రారంభోత్సవం గావించారు. పశుగ్రాసానికి, కూరగాయ తోటలకు పనికి వచ్చే సుమారు 5 లక్షల మంది ఉపయోగపడేది అయిన వివరించారు.

సమాజానికి సేవ చేయవలసిందిగా పెట్టుకున్న అప్పీలుంటులను కోరారు.

పశుసంవర్ధక శాఖ ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరు డా. ఎం. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షత వహించారు. పశుగ్రాసం, దాని విలువ ప్రాముఖ్యాన్ని ఆయన వివరించారు.

జిల్లా పశుసంవర్ధక అధికారి డా. జి. కనకలింగేశ్వరరావు, పశువైద్య అసిస్టెంటు సర్జన్ డా. టి. వి. యల్. నారాయణ గుప్త వందనసమర్పణ చేశారు.

——:o:——

క్రమశిక్షణ దేశభక్తి అలవర్చుకోవాలి

మంత్రి శ్రీ రామలింగరాజు వివరణ

కాకినాడ, జులై 12: ప్రతివారు క్రమశిక్షణ, దేశభక్తి, ధర్మానురక్తి కలిగి ఉండాలని, దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు యిక్కడ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక ధర్మ ప్రచారం గావించడంలో విశ్వహిందూ పరిషత్‌తో ధర్మాదాయశాఖ సహకరించగలదని శ్రీ రామలింగరాజు అన్నారు.

తూర్పు గోదావరిజిల్లా విశ్వహిందూ పరిషత్ మహాసభలో ఆయన ప్రసంగించారు.

శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షత వహించారు. ఆర్వీస సంఘ అధ్యక్షులు శ్రీ బి. ఆర్. చలపతిరావు స్వాగతంచెప్పారు ఏ అవతార పురుషుడు మానవ ధర్మాన్ని స్థాపించలేదని, మన ధర్మాన్ని సంరక్షించుకోవాలని శ్రీ కారుణ్యానంద పేర్కొన్నారు.

హిందూత్వం ఒక వ్యక్తి రూపాందించినది కాదని, శాశ్వత సత్య సూత్రాల పై వికసించినదని స్వామి నాగేశానంద అన్నారు.

శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ కూడా ప్రసంగించారు. పరిషత్ సహాయ కార్యదర్శి శ్రీ పిల్లా రామారావు, జిల్లా కార్యదర్శి శ్రీ సత్యవోలు వరప్రసాదమూర్తి, సభాధ్యక్షత వహించిన శ్రీ జటావల్లభుల పురుషోత్తంలు ప్రసంగించారు.

శ్రీబదరీ నారాయణ లునాని వందన సమర్పణ చేశారు.

తూర్పు గోదావరిజిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యవర్గం: : శ్రీ ముత్యాల సుబ్బారాయుడు అధ్యక్షులు. డాక్టర్. కాదులూరి వెంకట్రావు ఉపాధ్యక్షులు. శ్రీ సత్యవోలు వరప్రసాదమూర్తి కార్యదర్శి. శ్రీ కందుకూరి చినరామచంద్రమూర్తి సహాయకార్యదర్శి. శ్రీ గెంటేవూడి రామారావు కోశాధికారి.

శ్రీయుతులు వారణాశి వింతామణి, పోతుకూచి నారాయణమూర్తి, డా. మల్లాది గోపాలకృష్ణశర్మ, మాదెల్ల లక్ష్మీనరసింహం. ఎం. వి. కృష్ణారావు. కొత్తపల్లి సుబ్రహ్మణ్యశర్మ సభ్యులు.

శ్రీయుతులు డా. శ్రీ కృష్ణమాచారి, కర్రపాటి కాళేశ్వరరావు, ఊట వెంకటరమణ పక్కాంక నరసింహమూర్తిలు ప్రత్యేకాహ్వానితులు.

——:o:——

కర్నూలు రోటరీక్లబ్

హైదరాబాద్, జులై 12: కర్నూలు రోటరీక్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ బి

సహకార సంఘాల సభ్యులకు బంజరుభూములకేటాయింపు

రాష్ట్రపతి సూచన: వ్యక్తుల కిచ్చే ప్రస్తుత విధానం పటిష్ఠమైనది కాదని వివరణ

మద్రాసు, జూలై 12 :

ఇకముందు సహకార సంఘాల సభ్యులకు తప్ప, వ్యక్తులకు విడివిడిగా భూములను ఉచితంగా కేటాయించరాదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న సూచించారు.

మద్రాసు వాణిజ్య మండలివారు ఏర్పాటు చేసిన సన్మాన సభలో రాష్ట్రపతి మాట్లాడుతూ, బంజరు భూములకు పట్టాలను వ్యక్తుల వారీగా పంపిణీ చేసే ప్రస్తుత పద్ధతి పటిష్ఠంగా శిథిలమైనదనీ, అధునాతన పద్ధతులన్నిటినీ ఉపయోగించుకొని ఆ భూములను పూర్తిగా సాగులోనికి తీసుకురావడం వ్యక్తులకు సాధ్యం కాదన్నారు.

ఇందువల్ల, భూములను కేటాయించిన తర్వాత కూడా, వాటిలో కొంతభాగం బీడుగా ఉంటున్నదని శ్రీ గిరి అన్నారు. పట్టాల ద్వారా రైతులకు విడివిడిగా కేటాయించే భూములు చివరకు ఋణదాతల, పెద్ద భూస్వాముల చేతులలోనికి పోతాయనీ, దీనివల్ల భూములు లేనివారికి భూములను ఇచ్చే పథకం ఉద్దేశమే దెబ్బతింటున్నదనీ రాష్ట్రపతి వివరించారు.

పైలట్ కార్యక్రమంగా ప్రతి సమాజాభివృద్ధి బ్లాకులోను కనీసం ఒక సహకార వ్యవసాయ కాలనీని ఏర్పాటు చేయవలసినదిగా రాష్ట్రపతి సూచించారు.

మిగులుగా ఉన్న విద్యావంతులను, నిరక్షరాస్యులను పూర్తిగా వినియోగించుకోవడానికి సహకార ప్రాతిపదికపై వ్యవసాయ కాలనీలను ఏర్పాటు చేయడం పటిష్ఠంగా అమలు జరిగే కార్యక్రమాలలో ఒకటి అన్నారు.

—oo—

యు. పి. మంత్రి గెండాసింగ్ రాజీనామా ఆమోదం

లక్నో, జూలై 12: ఉత్తరప్రదేశ్ సమాచార మంత్రి పదవికి శ్రీ గెండాసింగ్ సమర్పించిన రాజీనామాను ముఖ్యమంత్రి సంపూర్ణానంద్ రాష్ట్ర గవర్నర్ శ్రీ గోపాలరెడ్డి నిన్న ఆమోదించారు.

రాష్ట్ర మిశ్రమ మంత్రివర్గంలో సమాచార మంత్రిగా వున్న శ్రీ గెండాసింగ్ (కొత్త కాంగ్రెస్) జూన్ 11 న తేదీన తమ పదవికి రాజీనామా చేశారు. తమ రాజీనామాకు కారణాలు చెప్పలేదు.

కొత్త కాంగ్రెస్ అకాలీలమిశమ ప్రభుత్వం?

స్వరణ్ సింగ్‌తో పంజాబ్ నాయకుల చర్చ

న్యూఢిల్లీ, జూలై 12 : పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బాదల్ నిన్న విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకుని చర్చలు జరిపారు. ఆ తరువాత శ్రీ బాదల్ తమ సహచరులతో చర్చలు జరిపారు.

పంజాబ్‌లో బాదల్ మంత్రివర్గం పతనం కాకుండా పుండటానికై సంత్ అకాలీదల్, కొత్త కాంగ్రెసు పార్టీల మధ్య పొత్తు పుండటం వంచిదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆ తరువాత పంజాబ్ కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జైల్‌సింగ్‌తో శ్రీ స్వరణ్‌సింగ్ చర్చలు జరిపారు.

పంజాబ్‌లో అకాలీదల్—కొత్త కాంగ్రెసు పార్టీల మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు అయితేగానీ రాజకీయ పరిస్థితి సుస్థిరంగా పుండదని ఈ ఇరువురు నాయకులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

చర్చల సమయంలో ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హనుమంతరావు శుక్లా సహా పలువురు కొత్త కాంగ్రెసు శాసనసభ్యులు పాల్గొన్నారు.

నిన్న ఢిల్లీలో జరిగిన చర్చల సారాంశాన్ని చూస్తే శ్రీ బాదల్‌కు కొత్త కాంగ్రెస్ వేషరతుగా మద్దతు ఇవ్వటం అనుమానాస్పదంగా కనపడుతున్నది.

ప్రధానితో చర్చలు

శ్రీ స్వరణ్‌సింగ్ కొత్త కాంగ్రెసు శాసనసభ్యులతో అధిక సంఖ్యాకులు చర్చలు జరిపిన అనంతరం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు జైల్‌సింగ్ నిన్న ప్రధానిని కలుసుకున్నారు.

బాదల్ మంత్రివర్గంపట్ల నిన్న స్వరణ్‌సింగ్‌ను కలుసుకున్న 18 మంది పంజాబ్ కొత్త కాంగ్రెసు శాసనసభ్యులలో ఏకాభిప్రాయం ఉన్నట్లు తెలిపారు.

అకాలీదల్‌వారు సామాన్య ఆర్థిక, రాజకీయ కార్యక్రమానికి అంగీకరిస్తేనేగాని కొత్త కాంగ్రెసు బాదల్ మంత్రివర్గాన్ని సమర్థించరాదని కూడా శ్రీ జైల్‌సింగ్ అన్నారు.

నిన్న శ్రీనగర్లో సింగ్ పంపిన ఒక రాయబారి కూడా ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నారు.

జూలై 13 న తేదీన కొత్త కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఇప్పటి సమావేశం జరుపనున్నది.

చాలిహా పరిస్థితి మెరుగు

సిమ్లా, జూలై 12 : అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి.పి. చాలిహా నెమ్మదిగా కోలుకొంటున్నారు.

శ్రీ చాలిహాను ఆయన అధికార భవనంలో నిన్న సాయంకాలం ఆరు గంటలకు కొందరు డాక్టర్లు పరిశీలించారు. ఆయన పరిస్థితి క్రమంగా మెరుగు అవుతున్నదని తెలిపారు.

ఆయన నిన్న తేలిక ఆహారం తీసుకున్నారు. నీరసంగా ఉన్నా, ఆయన డాక్టర్లతోను, ఇతరులతోను మాట్లాడుతున్నారు.

ఆయన రక్తప్రసారం, నాడి మామూలుగా ఉన్నాయని డాక్టర్లు చెప్పారు.

బస్సులో నాగేంద్రుడు

(స్వకీయ విలేఖరి)

బందరు, జూలై 12 : ఇక్కడి ఆర్.టి.సి. డిపోకు చెందిన ఒక బస్సులో ప్రయాణికులందరూ దిగిపోయిన తరువాత ఒక మూట మిగిలిపోగా ఇది లగేజ్ ప్రాపర్టీ గా డిపోకు చేర్చారు.

ఈ మూట పెద్దగా ఉండటంతో ఎవరో చేప మూట కట్టుకున్నారని భావించి మూట విప్పగా అందులో అసలైన కోడెత్రాచు బుసలుకొడుతూ బయటపడింది. అంటే నల్గురి చేతి కర్రలతో దానిని చంపివేశారు.

భారత్-కొలంబియా వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జూలై 12: భారత్—కొలంబియాల మధ్య సోమవారం సంవత్సరం సంతకాలు జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని కేంద్రమంత్రి వర్గం నేడు ఆమోదించింది.

బంగ్లాబంద్ రోజున శాంతి పరిరక్షణ

ఉన్నతాధికార్ల చర్చలు

కలకత్తా, జూలై 12 : జూలై 14వ తేదీన జరుగనున్న బంగ్లా బంద్ సమయంలో అల్లర్లు జరిగితే వాటిని ఎదుర్కోవటానికి కలకత్తాలోని, హావ్రా, 24 పరగణాలు, హుగ్లీ, నాడియా జిల్లాలలోను అందుబాటులో ఉన్న అన్ని దళాలను సమీకరించటానికై నిన్న ఇచ్చట సైనిక, పోలీసు ఉన్నతాధికారులు చర్చలు జరిపారు.

సరిహద్దు జిల్లాలైన నాడియా, మురిద్దాబాద్, మాల్దా, కూచ్‌బిహార్, 24 పరగణాలలో శాంతిభద్రతల రక్షణలో సహాయానికై సరిహద్దు రక్షణ దళాలను పిలిపిస్తారు.

మంచుల ఉత్పత్తిదారులకు సకమంగా ముడిసరకు సప్లయి

సెం దమంతి త్రిగుణసేన్ హామీ

బొంబాయి, జూలై 12 : ముడిసరుకుల కొరత కారణంగా ఉత్పత్తి ఆపివేయవలసిన పరిస్థితి ఏర్పడినప్పటికీ మంచు ఉత్పత్తి పరిశ్రమకు కేంద్ర పెట్రోలియం, రసాయిక శాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నిన్న హామీ ఇచ్చారు.

భారతీయ మంచుల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యాన ఏర్పాటైన సభలో ఆయన ప్రసంగిస్తూ, మంచుల ఉత్పత్తి సంస్థలకు ముడిసరుకు క్రమబద్ధం చేసే దృష్టితో ముడిసరుకు కొరతను గురించి వచ్చే ఫిర్యాదులపై వెంటనే తమ మంత్రిత్వ శాఖ అవసరమైన చర్య గైకొనగలదని చెప్పారు.

ముడిసరుకులు దిగుమతి చేసుకోవలసిన అవసరం ఏర్పడినప్పుడు, త్వరగా అది జరిగేట్టు తాను చూడగలనని కూడా ఆయన అన్నారు.

ధర ఎక్కువయినా మూల అవుషధాల ఉత్పత్తిని దేశం ప్రారంభించకూడదా ? ఎప్పుడూ దిగుమతులపైనే ఆధారపడి యూలక దేశంగా ఉండిపోవాలా అన్న విషయం మంచుల ఉత్పత్తిదారుల సంఘం పరిశీలించాలని ఆయన కోరారు. ఎగుమతి చేస్తున్న దేశాలు సబ్సిడీ ఇస్తాయి కనుక దిగుమతి చేసుకునే మంచుల ధరలు తక్కువగా ఉండటం జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం మంచుల ధరల కంట్రోలు ఉత్తర్వును పెడుతున్నా, భారతీయ మంచుల ఉత్పత్తిదారులను ప్రోత్సహించాలనే అభిప్రాయం ప్రభుత్వం దృష్టిలో కలదని, అందుకే ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా దిగుమతులు సాగించాలన్న సూచనను ప్రభుత్వం ఆమోదించిందని ఆయన అన్నారు.

మంచుల ఉత్పత్తిదారులకు అవసరమైన వస్తువులను క్రమబద్ధం చేసే అధికారాలతో, ఉత్పత్తిదారులమంచి ముడిసరుకు కొరతను గురించి అందే ఫిర్యాదుల పరిశీలనకు ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు.

———:o:———

కేరళ ఎన్నికల్లో అధికార పంపిణీగా పోటీ

త్రివేంద్రం, జూలై 12 : కేరళలో జరిగే మధ్యంతర ఎన్నికలలో ప్రస్తుత అధికార ఫ్రంట్‌లోని మితవాద కమ్యూనిస్టు, ముస్లిం లీగ్, ఐ.ఎస్.పి., ఆర్.ఎస్.పి., కేరళ కాంగ్రెస్, పి.ఎస్.పి., కె.కె.పి., పార్టీలు సమిష్టిగా పోటీ చేయనున్నట్లు నిన్న ప్రకటించారు.

ఫ్రంట్‌లోని ఈ పార్టీల సంఘం నిన్న నిండు గంటలపాటు జరిపిన చర్చల అనంతరం ఈ ప్రకటన వెలువడింది. ఎన్నికలకు ఫ్రంట్ ప్రణాళిక ముసాయిదాను రూపొందించడానికి ఎనిమిదిమంది సభ్యులతో ఒక ఉప సంఘాన్ని నియమించినట్లు కూడా ప్రకటించారు.

పూర్వ శాసనసభలో రెండు స్థానాలుగల కర్ణాటక సమితికి ఉపసంఘంలో సభ్యత్వం ఇచ్చారు. కాని సమితి తన ఎన్నికల చైహరిని ప్రకటించలేదు.

ఎన్నికల ప్రణాళిక ముసాయిదా జూలై 20వ తేదీ నాటికి సిద్ధం అవుతుంది. అప్పుడు సంఘం మరల సమావేశమై దీనిని పరిశీలిస్తుంది.

సమిష్టి వామపక్ష ఫ్రంట్ ఏర్పాటుకు ఎస్.ఎస్.పి. కృషి

మార్క్సిస్టు నాయకుడు రామమూర్తితో ఫెర్నాండెజ్ చర్చ

న్యూఢిల్లీ, జూలై 12 : కొత్త కాంగ్రెసును ప్రతిఘటించడానికి సమిష్టి వామపక్ష ఫ్రంట్‌ను నెలకొల్పడానికి గల అవకాశాలను గురించి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. రామమూర్తితో ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న చర్చించారు.

కలకత్తాలో జరుగుతున్న తమ పార్టీ పోలిట్ బ్యూరో సమావేశం సోమవారం నాడు ముగియగలదనీ తర్వాతగాని తమ పార్టీ అభిప్రాయం తెలియగలదనీ శ్రీ ఫెర్నాండెజ్‌కు శ్రీ రామమూర్తి చెప్పినట్లు తెలిసింది.

కేరళ మధ్యంతర ఎన్నికలకు ఉమ్మడి ఉమ్మేదవారికి గల అవకాశాలను గురించి కూడా ఈ ఉభయ నాయకులు చర్చించారు.

ఎస్. ఎస్. పి, సి. పి. ఎం, కర్నాటకలో లాంటి పార్టీ పొత్తును గురించి అసంపూర్తి చర్చ జరిగింది. ఈ చర్చ ఈ నెల మూడవ వారంలో తిరిగి జరుగవచ్చు.

నిరుద్యోగ సమస్యపై రాష్ట్రపతి గ్రంథం

మద్రాసులో ఆవిష్కరణ

మద్రాసు, జూలై 12 : రాష్ట్రపతి శ్రీ గిరి రచించిన కొత్తాది మన ప్రజలకు ఉద్యోగాలు—అన్న గ్రంథాన్ని నిన్న యిచ్చట జరిగిన ఒక ఉత్సవంలో ప్రపంచ వ్యవహారాల భారతమండలి అధ్యక్షుడు శ్రీ హృదయనాథ్ కుంజ్రూ ఆవిష్కరించారు.

భారత దేశంలో నిరుద్యోగ సమస్య గురించి, దీనిని పరిష్కరించటానికి గైకొనవలసిన చర్యలను గురించి రాష్ట్రపతి తమ గ్రంథంలో వివరించారు.

ఈ దశాబ్దం చివరికి భారత దేశంలో నిరుద్యోగుల సంఖ్య 50 కోట్లు కాగలదని రాష్ట్రపతి తమ గ్రంథంలో హెచ్చరించినట్లు శ్రీ కుంజ్రూ అన్నారు.

ఆయన ఈ విషయాన్ని నిన్న విలేకరులకు తెలుపుతూ తాము లోగడ న్యాయ కార్యదర్శిగా పని చేసినప్పుడుగాని, ఇప్పుడు ఎన్నికల కమిషనర్‌గా ఉన్నప్పుడుగాని ఏ ఎన్నికలోను వోటు వేయలేదని ఆయన అన్నారు.

ఎన్నికల ప్రధానాధికారి హోదాలో అభ్యర్థులందరు తమకు సమానులే కాబట్టి ఎవరికీ వోటు వేయలేదని అన్నారు.

ఒక్కసారి అయినా ఓటు చేయని ఎన్నికల కమిషనర్

కొచ్చిన్, జూలై 12 : ప్రపంచంలో అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికలను నిర్వహించే ఎన్నికల కమిషనర్ శ్రీ సేన్‌వర్మ ఇంతవరకు ఎప్పుడూ ఒకసారి అయినా వోటు వేయలేదు.

ఆయన ఈ విషయాన్ని నిన్న విలేకరులకు తెలుపుతూ తాము లోగడ న్యాయ కార్యదర్శిగా పని చేసినప్పుడుగాని, ఇప్పుడు ఎన్నికల కమిషనర్‌గా ఉన్నప్పుడుగాని ఏ ఎన్నికలోను వోటు వేయలేదని ఆయన అన్నారు.

ఎన్నికల ప్రధానాధికారి హోదాలో అభ్యర్థులందరు తమకు సమానులే కాబట్టి ఎవరికీ వోటు వేయలేదని అన్నారు.

మన సమాజాన్ని పీడిస్తూన్నవి ప్రతాపాలు

మద్రాసు, జూలై 12 : సిద్ధాంతాలు లేకుండా రాజకీయాలు, కష్టపడకుండా సంపాదన ఆశలు, ఆత్మకు విరుద్ధంగా ఆనందన్వేషణ, దుర్వ్యసనాలతో కూడిన జ్ఞానం, నీతి లేని వ్యాపారం, నైతికత్వం లేనివైన శాస్త్రీయ పరిజ్ఞానం, త్యాగంలేని భక్తి అనే ఏడు రకాల పాపాలు ఈనాడు మన సమాజంలో నిలదొక్కుకోవడం చేస్తున్నాయని రాష్ట్రపతి శ్రీ గిరి వివరించారు.

నగరం వాణిజ్య మండలివారు చేసిన సన్మానానికి రాష్ట్రపతి సమాధానం చెబుతూ ఈ ఏడు రకాల పాపాలను గురించి 1921 లోనే మహాత్మాగాంధి ప్రజలను హెచ్చరించారని చెబుతూ, ఈ ఏడు రకాల పాపాలను సమాజం నుండి సంపూర్తిగా తొలగించగలిగే ఒక దేశంగా మనం నిలబడాలని అని స్పష్టం చేశారు.

సైలు టికెట్లు, కరెన్సీనోట్లు దగ్ధం

జాదవ్‌పూర్ స్టేషన్‌లో నక్సలైట్ల చర్య

కలకత్తా, జూలై 12 : జూర్బు రైల్వేలోని జాదవ్‌పూర్ రైల్వేస్టేషన్‌పై నేడు కొందరు నక్సలైట్లు దాడి జరిపి పిస్టల్స్‌తో బెదిరించి సిబ్బందిని తరిమివేసి స్టేషన్‌లోని టికెట్ కట్టలను, నోట్ల కట్టలను పెట్రోలుపోసి తగులబెట్టారు.

స్టేషన్ బయట కొందరు ఎక్సలైట్లు కాపలా పుండగా మరి కొందరు బాంబులు పేలిస్తూ స్టేషన్‌లోకి వచ్చి తగులబెట్టారు.

స్టేషన్‌పై దాడి ఆనంతరం పుండగులు తలుపులను బద్దలుకొట్టుకుని గూడ్సు ఆఫీసును ధ్వంసం చేశారు.

ఒక బాంబు పేలుస్తూ వారు రైల్వే టవర్ బ్రిడ్జిపై ఎర్రజెండాను ఎగురవేశారు.

———:o:———

పరీక్షలేకుండా ప్యాస్ చేయాలని కలకత్తా విద్యార్థుల పట్టుదల

యూనివర్శిటీ ప్రో-వైస్ చాన్సలర్ నిరాకరించగా ఆయనపై దౌర్జన్యం

కలకత్తా, జూలై 12 : నిన్న సాయంత్రం కొందరు విద్యార్థులు కలకత్తా యూనివర్శిటీ ప్రో—వైస్ చాన్సలర్ డా. పి.సి. ఘోష్ గదిపై దాడి జరిపిన సమయంలో, ఒక విద్యార్థి విసిరిన కుర్చీలను ఆయనను గాయాలు తగిలాయి.

వైస్—చాన్సలర్ డా. ఘోష్ ఆ తరువాత పోలీసులతో ప్రసంగిస్తూ ప్రి మెడికల్ పరీక్షకు వెళ్లవలసిన విద్యార్థులు కొందరు నేడు డా. ఘోష్ గదిలోకి ప్రవేశించి, తమను పరీక్షలు రాయకుండా ప్యాస్ చేయాలని పట్టుబట్టారనీ, దానికి డా. ఘోష్ నిరాకరించగా విద్యార్థులు గదిలోని సామగ్రిని ధ్వంసం చేశారని తెలిపారు.

విద్యార్థులలో ఒకతను విసిరిన కుర్చీ డా. ఘోష్‌కు తగిలింది. డా. ఘోష్‌ను రక్షించబోయిన మరికొందరు విద్యార్థులకు కూడా దెబ్బలు తగిలాయి.

దాడి జరిపిన విద్యార్థులు తిరిగివెడుతూ ఆఫీసుముఖర్జీ పార్లరాయి విగ్రహాన్ని ధ్వంసం చేశారు.

వీరిని తరుముకుంటూ వచ్చిన మరొక విద్యార్థి వర్గంపై దుండగులు రాళ్లు విసిరగా అక్కడ నిలిచివున్న ఒక కార్లు దెబ్బతిన్నట్లు పోలీసు కమిషనర్ తెలిపారు.

———:o:———

డాక్టర్ జాఫ్రికి రాయల్ కాలేజి ఫెలోషిప్

("ఆంధ్రపత్రిక; ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 12 : ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య సర్వీసుల అదనపు డైరెక్టర్ డాక్టర్ జాఫ్రికి రాయల్ కాలేజి ఆఫ్ ఫిజీషియన్స్ ఫెలోషిప్ లభించింది.

ఇది చాలా అరుదైన గౌరవం. రాష్ట్ర వైద్య సర్వీసుల్లో ఈ గౌరవం పొందినవారు డాక్టర్ జాఫ్రి ఒక్కరే. ఉస్మానియా విశ్వవిద్యాలయం వైద్య పట్టభద్రుల్లో ఈ గౌరవం పొందినవారిలో ఆయన రెండవ వారు.

డాక్టర్ జాఫ్రి మద్రాస్—అ—అలియాలో చదివి మెట్రిక్యులేషన్ పరీక్షలో డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణులైనారు. ఎం. బి. బి. ఎస్. పరీక్షలో అగ్రశ్రేణిన ఉత్తీర్ణులైనారు. విదేశాలకు వెళ్లి రాయల్ కాలేజి ఆఫ్ ఫిజీషియన్స్ సభ్యత్వం సంపాదించుకున్నారు. హైదరాబాద్ తిరిగి వచ్చి ఆదిలాబాద్, కరీంనగర్, నుహబూబ్‌నగర్‌లలో జిల్లా వైద్యాధికారిగా పని చేశారు.

నగరంలోని జ్వరపు ఆసుపత్రిలో పని చేసిన రోజుల్లో డాక్టర్ జాఫ్రి ఆ సంస్థను ప్రపంచ ఆరోగ్య సంస్థ కోర్చుల బోధనా కేంద్రం స్థాయికి పెంచారు. టిటానస్, కలరా, మశూచి, మొదలైన వాటి విషయంలో ఆయన చేసిన పరిశోధనలు దేశ విదేశాల్లో ప్రశంసలు పొందాయి.

———:o:———

జంట నగరాలలో పెక్కు చోరీలు చేసిన వ్యక్తి అరెస్టు

("ఆంధ్రపత్రిక; ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 12 : జంట నగరాలలో ఇటీవల జరిగిన దొంగతనాలు, నవాబ్ జహీర్‌యార్‌జంగ్ నివాసంలో జరిగిన దోపిడికి సంబంధించి సయ్యద్ హుస్సేన్ అనే వ్యక్తిని పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ హుస్సేనియ అలీ, శ్రీ గులాబ్‌సాయిబాలను అరెస్టు చేశారు. సయ్యద్ హుస్సేన్ పాత నేరస్థుడని చెప్పబడుతున్నది.

సుమారు 2500 రూపాయల విలువైన బ్రాన్సిస్టర్లు, వెండి సామానులు మొదలైనవి ఆ వ్యక్తి నుంచి స్వాధీనపరుచుకోబడినవి. సయ్యద్ హుస్సేన్‌ను కస్టడీలో వుంచవలసిందిగా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

కేరళలో ఉభయ కాంగ్రెస్‌లపొత్తు

సంస్థాకాంగ్రెస్ సూచన

త్రిచూర్, జూలై 12 : కేరళలో జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో కమ్యూనిస్టులను వోడించడానికై సంస్థా కాంగ్రెసు, కొత్త కాంగ్రెసుల మధ్య ఎన్నికల ఒప్పందానికి అవకాశం ఉండవచ్చునని కేరళ సంస్థా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరనారాయణన్, సంస్థా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ జె.పి. అబ్రహాంలు నేడిచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ తెలియజేశారు.

రాజస్థాన్ జనసంఘ నాయకుల అరెస్టు

జైపూర్, జూలై 12 : రాజస్థాన్‌లో [illegible] తరువాత సంస్థ పిలుపునిచ్చిన తరువాత నేడు పెంచినందుకు నిరసనగా జరిపిన సత్యాగ్రహం సందర్భంగా, రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ [illegible] లోదాను, జనసంఘ పార్లమెంటరీ నాయకుడు వోటారీలాబెర్వాను, రాష్ట్ర కార్యవర్గ జనసంఘం నాయకులు శ్రీ పైరోసింగ్‌లను అరెస్టు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 176 మందిని అరెస్టు చేశారు. వీరిలో 22 మందిని తర్వాత విడుదల చేశారు.

కేంద్రమంత్రి నిర్బంధ

బొంబాయి, జూలై 12 : దేశ ప్రజల సమస్యలలో దేశాభిమానం కలుగజేయటంలో తాము విఫలమైనందున తాము నిర్బంధాలో వున్నామని కేంద్ర పెట్రోలియం మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ అన్నారు.

భారత మంచుల ఉత్పత్తిదారుల సంఘం సమావేశంలో నేడు ఆయన ప్రసంగిస్తూ తాము జర్మనీలో వుండగా జర్మనులకు మాతృదేశంపై భక్తి ఎంత గాఢంగా వుందేదో చూశామనీ, అటువంటి భక్తిని తాము భారత ప్రజలలో రగిలించాలని అనుకున్నామనీ అయితే తమ ఆశయం నెరవేరలేదనీ అన్నారు.

ఎండోమెంట్సు శాఖ కమీషనరువారి కార్యాలయం

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

Notice application No. A 2/31726/69 Dated 17-6-70

1966 ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ అండ్ హిందూ రిలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్సు చట్టము 17, సెక్షను 74 (1) నిబంధన ప్రకారం నోటీసు :—

చిత్తూరుజిల్లా చంద్రగిరితాలూకా, తిరుపతి గ్రామం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులవారు ట్రస్టీస్, ఈ క్రింది షెడ్యూలులో వివరించిన భూములను విక్రయించుటకు దరఖాస్తు చేసినారు గనుక ఈ వ్యవహారములో ఆసక్తిగల వ్యక్తులు తమ అభ్యంతరములు లేదా సలహాలను వ్రాతపూర్వకముగా తేది 31—7—70 లోగా ఈ కార్యాలయమునకు అందజేయగలరు. ఈ ప్రకటన ద్వారా తెలియజేయబడినది.

ఈ వ్యవహారము గురించి హైదరాబాద్, నాంపల్లిలోగల కార్యాలయంలో తేది 1—8—70 సా. 2 గంటలకు కమీషనరువారు విచారణ చేయుదురు. సదరు విచారణకు హాజరుకాని ఎడల పరోక్షములో విచారణ జరుపబడును.

షెడ్యూలు

(ఎ) ఉద్దేశించిన వ్యవహారము యొక్క రకము :— తిరుగు వేలములో విక్రయము

(బి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు సంబంధించిన సరియైన వివరములు అనగా సర్వే నెంబరు, విస్తీర్ణము, మరియు మునిసిపాలిటీ పరిధిలో ఉంటే వార్డు నెంబరు, ఇంటి నెంబరు వగైరా (షెడ్యూలును చూడుము)

(సి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు సంబంధించి ఆస్తులపై లాండు రెవిన్యూ, సెస్సు, స్టేట్ రెంట్, గ్రేండు ప్రాపర్టీ టాక్సు వగైరా (షెడ్యూలు చూడుము)

(డి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు గల లీజు దేనీకు లీజు (షెడ్యూలు చూడుము)

(ఇ) ఈ వ్యవహారము తనఖాకు అయితే ఏ మొత్తములకు సదరు ఆస్తులు తనఖా పెట్టబడ్డది — కాదు.

(ఎఫ్) ఈ వ్యవహారము అమ్మకమునకు లేదా లీజుకు అయితే ఆయా సందర్భములలో రాగల సుమారు క్రయ ధర లేదా అద్దె (షెడ్యూలు చూడుము).

వ.నెం.	స.నెం.	విస్తీర్ణం ఎ. సెం.	ఆస్తులున్న ప్రదేశము	మదింపు చేసిన రివెన్యూ	లీజు దేనీకు	యొకరము 1కి రాగల సుమారు ధర
1	103/1	3—10	పెరుమండ్లం గ్రామం చెయ్యాక్రుతాలూకా ఉత్తర ఆర్కాటు జిల్లా.	—	లేదు	4,000
2	293/B.3 68/4	0—01	నగరం గ్రామం రాజోలు తాలూకా తూ. గోదావరిజిల్లా	—	లేదు	7,500
3	—	0—75	పొన్నపాళ్లి గ్రామం అర్నికేరె తాలూకా హాసన్ జిల్లా.	—	లేదు	4,000

టి. రామదాస్,
పర్సనల్ అసిస్టెంట్

కర్నూలు మునిసిపాలిటీ నోటిఫికేషన్

ఇందువలన యావన్మందికి తెలియజేయునది యేమనగా 1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టమునందలి సెక్షన్ 81 మరియు సెక్షన్ 83, 85లం ప్రకారము కర్నూలు మునిసిపల్ కౌన్సిల్‌వారు తమ 137 నెంబరు 22—6—1970తేదీగల తీర్మానము ద్వారా తేది 1—10—1970 నుండి 1965 ఏ. పి. ఎం. [illegible] నమోదరించి, యీ క్రింద వివరించిన విధముగా భవనములు మరియు భూములు [illegible] ఆస్తిపన్ను వేయుదలచి యున్నారని తెల్పడమైనది.

ఈ నోటీసు ప్రకటన తేదీ లగాయతు ఒక నెల దినములలో యీ ప్రకటనలో రాగల ఆక్షేపణలను మరియు సలహాలను కౌన్సిలువారు అందుకొని తమ ముందరి మును భాయపర్చులోగా ఆలోచింపగలరు.

(1) (ఎ) స్వంతదారు నివసిస్తూన్న ఇండ్లపై ఇండ్ల పన్ను

భవనము విలువ నమోదరించి గ్రేడ్	పన్ను విధింపు రేటు	పన్ను విధింపు కాలము
1 నుండి 1000	0.75%	ప్రతి అర్ధసం సకు
1001 నుండి 10000	0.80%	"
10001 నుండి 50000	0.85%	"
50001 నుండి 100000	0.90%	"
100000 కు పైబడి	0.95%	"

(బి) అద్దె ఇండ్లపై ఇండ్ల పన్ను

వార్షిక అద్దె విలువ నమోదరించి గ్రేడ్	పన్ను విధింపు రేటు	కాలము
1 నుండి 1200	11.50%	ప్రతి అర్ధసం సకు
1201 నుండి 2400	11.75%	"
2401 నుండి 4800	12.00%	"
4801 నుండి 12000	12.25%	"
12000 లకు పైన	12.50%	"

2. వ్యవసాయపు పనులకే ప్రత్యేకంగా వుపయోగించని భూములు మరియు భవనములకు అందుగడగాను ఏమీవంగా వున్న భూములు

భవనము విలువ నమోదరించి గ్రేడు క్రమము.	పన్ను విధింపు రేటు	కాలము
50000 లోపు వరకు	0.62%	ప్రతి అర్ధసం.కు
50001 నుండి 100000	0.65%	"
100000 కు పైన	0.70%	"

3. ఆస్తి పన్నుమీద సర్‌చార్జీగా 16.50%, విద్య పన్ను విధింపుటకు తీర్మానించడమైనది. [ఈ రేటు దాదాపు ప్రస్తుతపు విధింపు రేటునకు సరిసమానంగా వున్నది] ఇందుకై అద్దె కివ్వబడిన మరియు స్వంతదారుని నివసించుచున్న భవనములు, మరియు వ్యవసాయం పనులపూర్తిగా ఉపయోగించని భూములపై అనగా పై 1&2 అంశములకు కాలానికు భూములమీద విధింపబడును.

4. 1960 పబ్లిక్ లైబ్రరీస్ చట్టము, మరియు దరిమిలా సవరింపబడిన చట్టము యొక్క నిబంధనల ననుసరించి రూపాయి ఒకటికి 0—04 పైసలు వంతున ఆస్తి పన్నుపై లైబ్రరీ పన్ను విధింప తీర్మానింపబడినది.

5. 1958 అర్బన్ యేరియా సర్‌చార్జి చట్టము మరియు దరిమిలా సవరింపబడిన చట్టము యొక్క నిబంధనల ననుసరించి ప్రస్తుతపు రేట్ల, ప్రకారమే ప్రొపర్టీ టాక్సు మీద సర్‌చార్జి విధించుటకు తీర్మానింపబడినది.

6. పైన తెలిపిన 1 & 2 అంశములకు సంబంధించి, విధింపబడి మరియు వసూళ్లైన పన్ను మొత్తమును యీ క్రింద వివరించిన దామాషాన పంచుటకు తీర్మానించడమైనది.

[ఎ]	సాధారణ పనులకు పన్ను	5%
[బి]	దీపాల పన్ను	2%
[సి]	నీరు మరియు మురుగుదొడ్డుల పన్ను	2.5%
[డి]	స్కావెంజింగ్ పన్ను	2%

అంశములు [సి] క్రింద విధింపబడిన పన్నులో 20% డ్రయినేజి పన్ను క్రింద జమాయింపబడును.

7. రు. 400/— లోపు విలువ లేక రు. 36/— అద్దె విలువ గల భవనములు లేక భూములకు, సదరు అస్తుల యజమానులు యితర ఆస్తులు కలిగి యుండకున్న యెడల లేక ప్రొఫెషన్ టాక్సు మరియు ఇన్‌కంటాక్సు విధింపబడకున్న యెడల, అట్టి భవనములు లేక భూములను ఆస్తిపన్ను చెల్లింపు నుండి మినహాయించవలసినదిగా తీర్మానించడమైనది.

కమిషనర్ ఆఫీసు, కర్నూలు.
తేది: 26—6—70.

దస్కు కె. పి. దేశపాండే, శాఖ కార్యదర్శి
కర్నూలు మునిసిపాలిటీ.

జాతీయ ప్రజా స్వామ్యపక్షాలఐక్యత

ఈనెల 20న మద్రాసులో

మధురై, జూలై 12: స్వతంత్ర పార్టీ జాతీయ కార్యవర్గం ఈనెల 20నమద్రాస్‌లో సమావేశం అవుతుంది. ఆ తరువాత రెండు రోజులు పార్టీ సర్వసభ్య సమావేశం కూడా జరుగుతుందని ఆ పార్టీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ హెచ్. వి. హాండే నేడిచ్చిన ఒక ఖరులు సమావేశంలో ప్రకటించారు.

జాతీయ ప్రజాస్వామ్య పక్షాల సమైక్యతకు వ్యవస్థా కాంగ్రెసు ఇచ్చిన పిలుపు, వివిధ రాష్ట్రాలలో స్వతంత్రపార్టీ అనుసరిస్తున్న విధానాలు ఈసమావేశాలలో ప్రధాన చర్చనీయాంశాలుగా వున్నాయి.

దేశంలోని జాతీయ శక్తుల సమైక్యతకు అనుకూల వాతావరణం గతంలో కంటేఇప్పుడు హెచ్చుగా కలదని, ఇప్పుడు జాతీయ శక్తుల సమైక్యత చాల చాలా ముఖ్యమని స్వతంత్ర పార్టీ విశ్వసిస్తున్నదని, వ్యవస్థా కాంగ్రెసు ఇతర జాతీయ శక్తులు ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి.లు సమైక్యం కావాలని పార్టీ స్థాపకులు రాజాజీ కోరుతున్నారని,ఎస్. ఎస్. పి., పి. పి. ఎస్.పి.లు సోషలిస్టు భావ దోరణికి కట్టుబడిన జాతీయ ఎనుగడ అత్యంత ప్రధానమైనదని వారు గుర్తించాలని రాజాజీ వివరిస్తున్నారని కూడా డాక్టర్ హుందే చెప్పారు.

తమిళనాడులో డి. ఎం. కె. స్వతంత్ర కలసి వ్యవహరిస్తూవుండగా, మరోక వైపున శ్రీ కామరాజుకు చెందిన వ్యవస్థా కాంగ్రెస్‌తో స్వతంత్రపార్టీ ఎలా చేతులు కలుపగలదని ఒక విలేకరి ప్రశ్నించగా, జాతీయత ఇతర పార్టీలలో ఎంతగా కలదో డి. ఎం. కె.లో కూడా అంతగానే వుందని రాజాజీ, స్వతంత్ర పార్టీకూడా భావిస్తున్నదని డాక్టర్ హుందే సమాధానమిచ్చారు.

ఉత్కళకు కొత్త కాంగ్రెసు

అడ్‌హాక్ కమిటి ఏర్పాటు

బహుగుణ ప్రకటన : సం. నీ శ పథి, జగన్నాథరావు సహా 8 మందికి స్థానం

భువనేశ్వర్, జూలై 12: ఎనిమిది మంది సభ్యులతో ఉత్కళప్రదేశ్ అడ్‌హాకు కాంగ్రెసు సంఘం ఏర్పడినట్లు కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నిన్న సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

ఒరిస్సాలో రెండు రోజులు ఉండి నిన్న రాత్రి కలకత్తా మీదుగా ఢిల్లీకి బయలు దేరి వెళ్లేముందు శ్రీ బహుగుణ పత్రికా విలేఖరులతో ఈ ప్రకటన చేశారు.

శ్రీ బహుగుణ కొత్తకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జస్టిస్‌నందాను సంప్రదించి అడ్‌హాక్ సంఘం కన్వీనరు పేరు ప్రకటిస్తారని శ్రీ బహుగుణ బయలుదేరి వెళ్లిన తరువాత పార్టీ ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులకు చెప్పారు.

అడ్‌హాక్ కమిటీలో కేంద్రమంత్రులు శ్రీమతి నందినీసత్పథి, జగన్నాథరావు, పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు చింతామణి పాణిగ్రాహి, రామచంద్రఉల్కా, భగవతిప్రధాని, ఒరిస్సా శాసనసభా కాంగ్రెసు నాయకుడు శ్రీ బినాయక్ ఆచార్య, కార్యదర్శి శ్రీ బసమాలిబాబు, సచేతక్ శ్రీ బ్రజమోహన్ మహంతి కూడా ఈ సంఘంలో సభ్యులు.

రాష్ట్ర కాంగ్రెసు (కొత్త) ప్రముఖ నాయకులంతా రెండు రోజులపాటు పదిన్నర గంటలకుపై చర్చలు జరిపిన అనంతరం శ్రీ బహుగుణ ప్రకటించిన ఆ అడ్‌హాక్ సంఘానికి మరికొంతమంది సభ్యులను కో-ఆప్టు చేసుకోవడానికి, జిల్లా స్థాయిలో అడ్‌హాక్ సంఘాలను నియమించడానికి అధికారాలు ఉన్నాయి.

శ్రీ బహుగుణ నిన్న సాయంత్రం పత్రికా విలేఖరులతో "జాతీయ రాజకీయ పరిణామాన్ని సర్వేచేస్తూ" ఒరిస్సా జన కాంగ్రెసు నాయకుడు డా: హరే కృష్ణమహతాబ్‌తో అరగంటసేపు చర్చలు జరిపారు. శ్రీమతి నందినీ శతపథి కూడా ఆ చర్చలకు హాజరయ్యారు.

జూలై 15వ తేదీన ఢిల్లీలో కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశం జరుగనున్నందువల్లను, వాతావరణం బాగా లేకపోవడం మూలంగా భువనేశ్వర్ — కలకత్తాలమధ్య విమానాల రాకపోకలు అనిశ్చయంగా ఉండటంవల్లను శ్రీ బహుగుణ అదిలో అనుకున్నదానికంటేముందుగా రైలుబండిలో కలకత్తాకు బయలుదేరి వెళ్ళడం జరిగింది.

తురుచునాపల్లి, జూలై 12: తమిళనాడు మితవాద కమ్యూనిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ, తమిళలరసు పక్షం నాయకులు గత రాత్రి ఇక్కడ సమావేశమై ద్వైపాక్షిక పరిపాలనా వ్యవహారాలలో డి. ఎం. కె. కార్యకర్తల జోక్యం పాట్య గ్రంథాల ద్వారా డి. ఎం. కె. పార్టీ ప్రచారం వగైరా సమస్యల పరిశీలనకుగాను రాష్ట్ర స్థాయిలో వామ పక్షాల సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశం తిరువిచ్చి లేదామద్రాసులోజరుగుతుందని తెలుస్తున్నది.

సంసా కాంగ్రెసు రాజకీయ తీర్మానం

నిజలింగప్ప వివరణ

హుబ్లీ, జూలై 12 : కమ్యూనిజాన్ని నిరోధించేందుకు ప్రజాస్వామిక పక్షాలు సంఘటితం కావాలని పిలుపు ఇస్తూ తమ పార్టీ ఇటీవల ఆమోదించిన తీర్మానాన్ని వివరించేందుకు కూటమి అన్న పదానికి బదులుగా సహకారం అన్న పదం వాడటం సముచితమని తాము భావిస్తున్నట్లు సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ అన్నారు.

సంస్థా కాంగ్రెసు తీర్మానాన్ని అభివర్ణించడానికి సంస్థా కాంగ్రెసు, స్వతంత్రపార్టీ, జనసంఘాల బృహత్ కూటమి అని కొత్త కాంగ్రెసువర్గాలవారు చేస్తున్న ప్రయోగం కేవలం వీలివార్త అనీ, రాష్ట్రపతి ఎన్నిక సమయంలో కూడా వారు ఇలాంటి నీలి వార్తనే వ్యాపింపజేశారనీ కూడా శ్రీ నిజలింగప్ప నిన్న సాయంత్రం బెంగుళూరు నుంచి ఇక్కడకు రాగానే పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం వ్యక్తం చేసినట్లయితే, తమ పార్టీ లక్ష్యాన్ని సాధించేందుకు వారితో కూడా సహకరించగలమని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

కేరళ పరిస్థితిపై వ్యాఖ్యానించటానికి ఆయన నిరాకరించారు. కె.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ టి.ఎ. బావా నుంచి నివేదిక కోసం ఎదురు చూస్తున్నామన్నారు.

బ్రిటన్‌నుంచి 15 మంది భారతీయులు ఢిల్లీ రాక

అక్రమవలస ఆరోపణపై బ్రిటన్ బహిష్కరణ

న్యూఢిల్లీ, జూలై 12 : చట్ట విరుద్ధంగా బ్రిటన్‌కు వలస వచ్చారన్న ఆరోపణపై బ్రిటన్‌లో తొమ్మిది రోజులపాటు జైలులో నిర్బంధించబడిన 15మంది భారతీయులు నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు.

వీరివద్ద చిల్లిగవ్వ కూడా లేదు. వెంట ఒక పెట్టెగాని, సంచిగాని కూడా లేదు. బ్రిటిష్ప్రభుత్వ ఖర్చులపైనే వీరు విమానంలో ఇక్కడకు పంపబడినారు. విమానాశ్రయంలోని కస్టమ్స్ అధికారులు వీరిని ఎట్టి సోదా లేకుండా వెంటనే విడుదల చేశారు.వీరివద్దనక్రమమైనపాస్‌పోర్టులుఉన్నవి.

ఈ 15 మంది భారతీయులు, మరి 25 మంది భారతీయులలో కలసి పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్‌ల మీదుగా బ్రిటన్‌లోని బ్రాడ్‌ఫర్డ్ నగరానికి వెళ్లినప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టు చేసింది. వీరందరూ జలంధర్‌కు చెందినవారు.

వీరికి ముందు 19 మంది మొన్ననే ఢిల్లీ వచ్చారు.

శ్రీ కృపలానీ

మద్రాసు, జూలై 12 : జూలై 19న ఇక్కడ జరిగే శ్రీ కామరాజ 68వ జన్మదినోత్సవ సభలో పార్లమెంటు సభ్యుడు శ్రీ జె.బి. కృపలానీ పాల్గొంటారు.

శ్రీ కృపలానీ జూలై 18వ ఇక్కడకు వచ్చి తమిళనాడులో నాలుగు రోజులు గడుపుతారు. సంస్థా కాంగ్రెస్ నాయకులు శ్రీమతి యశోదారెడ్డి, శ్రీ ఎన్.ఎన్. మిశ్రాకూడా శ్రీ కామరాజు జన్మదినోత్సవ సభలో పాల్గొంటారు.

చేనేత బోర్డును చట్టబద్ధం చేయాలి

చేనేత పారిశ్రామికుల మహాసభ విజ్ఞప్తి

మద్రాసు, జూలై 12: చేనేత, ఖాది, చేతి వృత్తులు, గ్రామీణ పరిశ్రమల కోసం కేంద్రంలో ప్రత్యేకంగా కాబినెట్ హోదా గల మంత్రి నొకరిని నియమించాలని మొన్న ఇక్కడ అఖిలభారత చేనేత వస్త్ర మార్కెటింగ్ సహకార సంఘం ఆధ్వర్యాన జరిగిన చేనేత పారిశ్రామికుల మహాసభ కోరింది.

దేశ జనాభాలో పదవవంతు జనాన్ని పోషిస్తున్న ఈ పరిశ్రమలు ప్రస్తుతం విదేశ వాణిజ్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంక్రింద ఉన్న పని, పత్రాలు, జనుము, తేయాకు, కాఫీ వంటి సరుకులకు సంబంధించిన శాఖలను ఎగుమతి, దిగుమతులను నిర్వహిస్తుండటం చేత విదేశీ వాణిజ్య శాఖకు పనిభారం ఎక్కువైందనీ మహాసభ ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది.

అఖిలభారత చేనేత బోర్డును ఖాది గ్రామీణ పరిశ్రమల సమూహాలో చట్టబద్ధమైన సంస్థగా మార్చాలనికూడా మహాసభ మరొక తీర్మానంలో కోరింది. అల్లా జరిగినప్పుడే చేనేత పరిశ్రమలకు సంబంధించిన అభివృద్ధి పథకాలను కట్టుదిట్టంగా అమలు పరచేందుకు అందు నిమిత్తం కేటాయించే నిధులను సక్రమంగా వినియోగించుకునేందుకు వీలుకలుగుతుందని తీర్మానం వివరించింది.

చేనేత పరిశ్రమకు రిజర్వు బ్యాంకు లభింపజేసే పెట్టుబడిని స్టేట్‌బ్యాంకు శాఖల ద్వారాను, జిల్లా సహకార బ్యాంకుల ద్వారాను లభింపజేయవలసిందని మహాసభ కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించింది. ప్రస్తుతం సహకార సంస్థలబలహీనంగా ఉన్నచోట్ల ప్రాథమిక సంస్థలకు పెట్టుబడి అందకుండా పోతున్నదని అది తెల్పింది.

చిలపటుగావున్ను అన్ని నెంబర్ల నూలుపైన (చేనేత పరిశ్రమ వినియోగించేవి) ఎక్సైజు సుంకాలను పూర్తిగా రద్దు చేయాలనీ అలా జరిగితేనే మరమగ్గాల పోటీకి తట్టుకునే వీలు ఉంటుందనీ మహాసభ విన్నవించింది.

మార్కెట్‌లో పేరుకుపోయిన చేనేత వస్త్రనిల్వలను వదిలించుకునేందుకు సహకార సంస్థల అమ్మకాలపై 45 రోజుల పాటు రూపాయికి పది పైసలు చొప్పున ప్రత్యేక రిబేటు యివ్వవలసిందిప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

మహాసభకు అధ్యక్షత వహించిన సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. సోమప్ప పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చేనేత పరిశ్రమ ఏటా ఉత్పత్తి చేసే రు 300 కోట్ల విలువగల వస్త్రాలలో సుమారు రు 50 కోట్ల నుంచి రు 60 కోట్లు విలువగల సరుకు చాలా కాలం అమ్ముడుపోకుండా నిల్వఉంటోందని, ఇందులో దాదాపు 45 శాతం నాలుగు దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సరుకేనని తెల్పారు. ఈ నిల్వల భారీ బుణాలు పొందగల స్థితిలో ఉన్న ఎపెక్సు సంఘాలవద్దనే ఎక్కువగా ఉన్నదని చెప్పారు.

పరిశ్రమ అభివృద్ధికి కావలసిన పెట్టుబడిని ప్రస్తావించి, మొత్తం 25 కోట్ల పెట్టుబడి అవసరం కాగా రు 5 కోట్లు మేరకు మాత్రమే బుణాలు లభింపజేయడం జరిగిందన్నారు.

ప్రథమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికల కాలంలో కేంద్ర ప్రభుత్వం సెస్‌పంపాక్రింద రాష్ట్రాలకు సేరుగా ధనం కేటాయించడ వల్ల చేనేత పరిశ్రమ అభివృద్ధికి పంచిపని జరిగిందని మూడవ ప్రదొళికలో అపండును రాష్ట్ర ప్రణాళికలలో కలిపి చేయడం జరిగిందనీ, తదాది తమిళనాడు వంటి కొన్ని రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర అవసరాలకు ఆ ద్రవ్యాన్ని మళ్లిస్తున్నాయనీ శ్రీ సోమప్ప చెప్పారు.

చట్టబద్ధమైన బోర్డు ఏర్పాటు అయినట్లయితే ఇందు నిమిత్తం ఒక బిల్లుతీసుకు రావడం జరుగుతుందని ఆరు మాసాల క్రితం వాగ్దానం చేయడం జరిజింది. కేంద్రంలో అయిన నిధుల సక్రమ వినియోగానికి వీలు కలుగుతుందని కూడా ఆయన చెప్పారు.

కలకత్తా రేవు కార్మికుల సమ్మె

పరిష్కారానికి మళ్ళీ కృషి

సంజీవయ్య ప్రకటన

కలకత్తా, జూలై 12: కలకత్తా రేవు కార్మికుల సమ్మె నివారణకు కొత్తగా ప్రయత్నాలు జరుగగలవని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ తెలిపారు.

నేటి ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ సంజీవయ్య పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, రేవు సమస్యలను గురించి చర్చించేందుకు ఢిల్లీలో జూలై 15న పోర్టు కమిషనర్ల అధ్యక్షులు, రేవు కార్మికుల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు.

ప్రతిష్టంభనను తొలగించడానికి కేంద్ర రవాణా మంత్రి కృషి చేసినప్పటికీ, ఈసమస్య ఇంకా పరిష్కారం కాలేదని ఢిల్లీ సమావేశంలో పరిష్కారం కుదురుతుందని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

కలకత్తాలో వున్న సమయంలో ఈ సమస్య పరిష్కారానికి మీరు కృషి చేస్తారా? అని ప్రశ్నించగా తాను స్వల్ప కాలం కలకత్తాలో వుంటానని, తూర్పు పాకిస్తాన్‌నుంచి కొత్తగా వలసవచ్చే శరణార్థుల సమస్యను అవగాహన చేసుకొనడానికి ఈ సమయంలో ప్రయత్నిస్తానని అన్నారు.

శ్రీ సంజీవయ్య రేవు ఉదయం ఢిల్లీ వెడతారు.

వివిధ రేవులద్వారా ఎగుమతులు

కలకత్తా, జూలై 12 : కలకత్తా రేవులో ఇప్పుడు వివిధ వర్గాల కార్మికులు చేస్తున్న సమ్మె దృష్ట్యా తమ సరుకులను విశాఖపట్నం, బొంబాయి, మద్రాసునుంచి ఇతర రేవులగుండా ఎగుమతి చేయాలని పలువురు ఎగుమతి వ్యాపారస్తులు ఇప్పుడు ప్రయత్నం చేస్తున్నారు.

ఈ విషయాన్ని ఇంజనీరింగ్ ఎగుమతుల అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. చౌధురీ నేడిచ్చిన పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

కలకత్తా, జూలై 12: కలకత్తా రేవులో కార్మికులు ప్రస్తుతం జరుపుతున్న సమ్మె మూలంగా రు. 45 కోట్లు పైగా విలువ చేసే సరుకుల ఎగుమతి నిల్చి పోయింది.

ఈ సమ్మె మూలంగా రోజూ రు. 1.5 కోట్లు విలువగల ఎగుమతులు ఆగిపోయినవని తూర్పు భారత నౌకా యజమానుల సంఘ ప్రతినిధి ఒకరు చెప్పారు.

జనవరి నెల సరుకుల ఎగుమతికి ఈ సమ్మె వల్ల ఆటంకమైన నష్టం వాటిల్లిందని జనవరి నెల వస్తు ఎగుమతి దారుల సంఘం పేర్కొన్నది. సుమారు రు.25 కోట్లు విలువచేసే 65 వేల టన్నుల జనవరి వస్తువుల ఎగుమతి ఆగిపోయింది.

బెంగాల్ గవర్నర్‌తో అజయ్ చర్చలు

కలకత్తా, జూలై 12: బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, పశ్చిమబెంగాల్ మాజీముఖ్యమంత్రి అయిన శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ నిన్న రాజభవన్‌లో గవర్నర్‌ను కలుసుకుని 45 నిముషాలసేపు సమాలోచనలు జరిపారు. ఎనిమిది పక్షాల కూటమి నాయకులతో ఇటీవల తాము జరిపిన సమావేశానికి సంబంధించి కొన్ని అంశాలపై శ్రీ ముఖర్జీ గవర్నర్‌కు "వివరణలు" ఇచ్చారు.

"ఎనిమిది పార్టీల కూటమి అభిప్రాయాలు నాకు స్పష్టంగా తెలియనందున;రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయంపై గవర్నర్‌తో చర్చించ లేదని శ్రీ ముఖర్జీ విలేఖరులకు తెలియ జేశారు.

అయితే "జూలై 30వ తేదీన సమావేశం కానున్న బంగ్లా కాంగ్రెసు ప్రదేశ్ సంఘం నాకు అధికారం ఇచ్చినట్లయితే ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయంపై ఎనిమిది పార్టీల కూటమి నాయకులతో చర్చించదంపామని కూడా ఆయన చెప్పారు.

తాము తిరిగి ఈ 19వ తేదీన గవర్నర్‌ను కలుసుకోగలమని శ్రీ ముఖర్జీ వెల్లడించారు.

రాష్ట్ర శాసన సభ రద్దు అవుతుందా అని ప్రశ్నించగా "అది గవర్నరు కేంద్ర ప్రభుత్వం ఇష్టంపై;ఆధారపడి ఉంటుందని అయన సమాధానం చెప్పారు.

బస్సు చార్జీల పెంపుదలకు నిరసన:

జైపూర్‌లో జనసంఘ్ ఉద్యమం : అరెస్టులు

జైపూర్, జూలై 12 : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు చార్జీలు పెంచినందుకు నిరసనగా జనసంఘం ప్రారంభించిన సత్యాగ్రహం సందర్భంగా శాసన సభ్యుడు శ్రీ సతీష్‌చంద్రఅగర్వాల్ సహా ఆరుగురు జనసంఘ కార్యకర్తలను నేటి ఉదయం ఇక్కడ అరెస్టు చేశారు.

జనసంఘం కార్యకర్తలు తాము జరుపుతున్న సత్యాగ్రహం రెండవ రోజున నేడు రోడ్డు రవాణా సంస్థ బస్‌స్టాండు బయట బస్సులకు ముందు బైఠాయించి ఉండగా, వారిని నిర్బంధంలోనికి తీసుకున్నారు.

ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ బస్సు చార్జీలను కిలోమీటరుకు అరపైసా చొప్పున పెంచినందుకు నిరసనగా జనసంఘం నిన్న ప్రారంభించిన మూడు రోజుల సత్యాగ్రహం సందర్భంగా రాజస్థాన్‌లోని వివిధ ప్రాంతాలలో మధ్యాహ్నానికి 50 మంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

బస్సుల రాకపోకలకు అవరోధం కల్పిస్తున్నారన్న ఆరోపణపై రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ సుమన్‌మల్‌లోధాను జోధ్‌పూర్‌లోనూ, జనసంఘం ఎం. పి. శ్రీ శ్రీ కోంకర్‌లాల్ బెర్వాను కోటవద్ద, శాసన సభ జనసంఘం నాయకుడు శ్రీ బైరియన్ సింగ్ షెఖావత్‌ను బుండీవద్ద అరెస్టు చేశారు.

అంతే 100 మంది వ్యక్తులు అరెస్టు చేయబడినట్లు జనసంఘం వర్గాలవారు తెల్పారు.

ఇక్కడకు సుమారు 50 మైళ్ల దూరంలోని నీవాయ్‌వద్ద జనసంఘం కార్యకర్తలు బస్సు బస్సులను నిల్చివేసి, అరెస్టు కావడానికి సిద్ధపడ్డారని, రెండు గంటల తరువాత అదనపు పోలీసు దళాలు వచ్చి, వారిని చెదరగొట్టేందుకు లాఠీఛార్జి చేసినవని ఇక్కడ జనసంఘం కార్యాలయం తెలియజేసింది.

మద్రాసు పాలప్రాజెక్టు సిబ్బంది సమ్మె

25 మంది అరెస్టు

మద్రాసు, జూలై 12: సమ్మెచేస్తున్న పనివారిలో కొందరు రాళ్ళు రువ్వినందున యిక్కడకు సమీపంలోగల మాధవరంలో మద్రాసు పాలప్రాజెక్టుకు చెందిన 25మంది పనివారిని పోలీసులు అరెస్టు చేశారు.

విధేయులయిన పనివారికి సమ్మెచేస్తున్న వారు ఆటంకం కల్పించారని తెలుస్తున్నది. గుంపును చెదరగొట్టడంకోసం పోలీసులు కనీస బలప్రయోగం చేసిన సందర్భంలో 18 మందికి గాయాలయినాయి. ఆరుగురిని ఆసుపత్రిలో చేర్చారు.

నిన్న ఉదయం పని వారు మెరుపు సమ్మె జరిపారు. సగంలో జాతాలకు పాలు తెరకుండా ఆటంకం కలిగించారు. కొంతమంది సిబ్బందిపై అధికారులు తీసుకున్న క్రమశిక్షణా చర్య సమ్మెకు కారణమని తెలుస్తున్నది. నిన్న సాయంత్రం పాలు మామూలుగానరఫరా చేశారు.

మార్కెట్సులు సంఘం వారు సమ్మె చేయవలసిందిగా పిలుపు యిచ్చారని 50 శాతం పని వారు సమ్మెలో చేరారని ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

ప్రాజెక్టు భూములలో నివాస స్థలాలు అద్దెలేకుండా యిస్తామని, పనివారిలో నుంచే సాంకేతిక సిబ్బందిని ఎన్నిక చేసుకోవాలని పని వారు కోరుతున్నారు.

—:o:—

హైదరాబాద్, జూలై 12 : సెంట్రల్ తెలంగాణా ప్రజాసమితి రాష్ట్ర సంఘం సమావేశం జూలై 23వ సాయంత్రం నాలుగు గంటలకు ఇక్కడి హైదరాబాదులోని కేంద్ర కార్యాలయంలో జరుగుతుంది.

జులై 15 విడుదల

ఉదయంఆటలో

విజయవాడ	శ్రీసరస్వతి
గుంటూరు	లిబర్టీ
నెల్లూరు	న్యూటాకీ
వైజాగ్	పూర్ణా
రాజమండ్రి	అపుర
కాకినాడ	క్రౌన్
ఏలూరు	శ్రీకేసరి
తెనాలి	స్వరాజ్
భీమవరం	గోవర్ధన్ టాకీస్
అనకాపల్లి	శ్రీపరమేశ్వరి
అమలాపురం	శ్రీవెంకటేశ్వర DE-LUXE
శ్రీకాకుళం	శ్రీసీతారామ
విజయనగరం	అలంకార్
మచిలీపట్నం	శ్రీదుర్గామహల్
నిడుబ్రోలు	శ్రీలక్ష్మి పిక్చర్స్‌ప్యాలెస్
గుడివాడ	శ్రీనివాస
తాడేపల్లిగూడెం	రేలంగి చిత్ర మందిర్
తణుకు	శ్రీవెంకటేశ్వర
పాలకొల్లు	గజలక్ష్మి
చీరాల	ప్రసాద్‌పిక్చర్‌ప్యాలెస్
మండపేట	విజయమహల్
ఒంగోలు	శ్రీజయలక్ష్మి టాకీస్
తిరుపతి	ఐయస్‌మహల్
కర్నూలు	నవరంగ్
కడప	భాస్కర్
చిత్తూరు	గురునాథ్
అనంతపూర్	నీలం
మదనపల్లి	పంచరత్న
ప్రొద్దుటూరు	రౌనక్
నంద్యాల	నేషనల్
బళ్లారి	ముబారక్
హైదరాబాద్	అశోక్‌ఒసంగమ్
లకిడీకాపూల్	అలంకార్
వరంగల్	నవీన్
నిజామాబాద్	రమేష్
ఖమ్మంమెట్టు	వెంకటలక్ష్మి
మహబూబ్‌నగర్	రాధాకృష్ణ

రాజేంద్ర ఆర్టు పొడక్షన్స్

విజయం మనదే

నిర్మాత: నందమూరి సాంబశివరావు

దర్శకత్వం: బి.విఠలాచార్య

డిస్ట్రిబ్యూటర్స్. ఆంధ్ర:జయలక్ష్మి స్టుడియోస్:నవభారత్ నైజాం: ఉషా . మైసూర్: K.C.N మూవీస్



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226